ఉత్తమ మైన రకము ! కాకదర !
నిప్పు పెట్టెలు
మంచి కమనుగో "స్టాండర్డు" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

ఆంధ్రపత్రిక.

316712

మహా చంద్రనాదిని తైలము
తలనొప్పి, శిరశ్శూల, కండ్లవెరుపు మరగుట్టి మెదడకు చల్లదనమునిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 WEDNESDAY 12th FEBRUARY 1947 No. 266 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

లీగ్ వైఖరిపై బ్రిటిష్‌ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణ

పాలస్తీనా పరిష్కారానికి బ్రిటిష్‌వారు కొత్తప్రతిపాదనలు చేయకతప్పదు

పాతవాటిని ఉభయులు నిరాకరించారు

సెప్టెంబరువరకూ బెవిన్ వేచివుండేసూచన

లండన్, ఫిబ్రవరి 10: పాలస్తీనా సమస్యను పరిష్కరించడానికి బ్రిటిషు వారు చేసిన కొత్త ప్రతిపాదనలను కూడా మొత్తంమీద అటు యూదులు, ఇటు అరబ్బులు ఉభయులు నిరాకరించినట్లే అరబ్బులు తమ సమాధానాన్ని బ్రిటిషు విదేశ మంత్రికి అందజేశారు. ఈ సమాధానంలో వీరు తీవ్రమైన భాషను ఉపయోగించినట్లు తెలుస్తున్నది. యూదు ఏజెన్సీ కార్యకర్తల నేటి మధ్యాహ్నం సమావేశమై తమ సమాధానాన్ని కూడా తయారుచేస్తుంది. ఈ కొత్త ప్రతిపాదనలు మారిన్ పథకం కంటే అధ్వాన్నంగా వున్నవని యూదుల నిశ్చితాభిప్రాయం.

లండన్ సంభాషణలు విఫలమైనట్లేనని ఉభయపక్షాల అభిప్రాయం. సాధ్యమైనంత త్వరలో అరబ్బులు లండనునుంచి వెళ్లిపోతారు. యూదులు తమ సమాధానాన్ని ఒక ప్రకటన రూపంలో బహిరంగం చేయడానికి ఆలోచిస్తున్నారు. యూదు ఏజెన్సీకాయకులు బ్రిటిష్ విదేశ మంత్రి బెవిన్‌ను, వలసాఖ్యమంత్రి క్రిచ్ జోన్సును కలుసుకొని తమ వైఖరిని స్పష్టపరిచినట్లు మరొకవార్త తెలియజేస్తున్నది. అరబ్బుల రేడియో సమావేశంలో పాల్గొన్న తర్వాత ఈ సమాలోచనలశాఖకు అందరూ స్వస్తి చెబుతారు.

అంతట బ్రిటిష్‌ప్రభుత్వం పాలస్తీనా విషయంలో కొట్టుపడ్డతులను అవలంబించడానికి వీలుంటుంది. 1. ప్రస్తుతం పాలస్తీనాపై మాండేటరీ అధికారం చెలాయిస్తున్నది. తాము కొట్టి, తమ బుద్ధికి తోచిన రాజ్యాంగాన్ని ఒకదాన్ని తయారుచేసి పాలస్తీనాకు అంటగట్టడం. 2. తాము తయారుచేసే రాజ్యాంగాన్ని ముందుగా ఐక్యరాజ్యసమితికి సమర్పించి, ఆ సమితి ఆమోదంతో అమలుపరచడం. 3. ఐక్యరాజ్యసమితి అండగా పెట్టుకొని ఆ రాజ్యాంగాన్ని అమలులో పెట్టడం. 4. లేదా తమ మాండేటరీ అధికారాన్ని పూర్తిగా వదలుకొని పాలస్తీనాను ఐక్యరాజ్యసమితి అధ్వర్యంకిందికి మార్చివేయడం.

బ్రిటిష్‌ప్రభుత్వానికి ఇప్పటివరకూ పిటిలో దేన్నీ జాగ్రత్తగా పరిశీలించడానికి జాత్తిగా వ్యవధిలేకుండా వున్నది. తమదేశంలో ఏర్పడిన జాగ్రత్త, విద్యుచ్ఛక్తి కొరతం కొడవలో పడిపోతున్నారు.

ఐక్యరాజ్యసమితి అండతో బ్రిటిషు ప్రభుత్వం ఒక రాజ్యాంగాన్ని అమలు జరపవలెనే సూచనపట్ల బెవిన్ సుముఖంగా వున్నట్లు వినవస్తున్నది. ఐక్యరాజ్యసమితి వచ్చే సెప్టెంబరు నెలలోగాని సమావేశంకాదు; అప్పటివరకూ వేచివుండడానికి సైతం బెవిన్‌కు అభ్యంతరం వుండకపోవచ్చు.

బ్రిటిష్ ప్రభుత్వం సూచించే కొత్త పథకానికీ, ఇప్పటి యూదులు, అరబ్బులు నిరాకరించిన పాతపథకానికీ ఏ మంతే పోలిక వుండదని తెలుస్తున్నది.

పాలస్తీనా విభజనపథకం ఒక్కటే గత్యంతరమని లండన్ పరిశీలనలు అభిప్రాయపడుతున్నారు.

కెయిరోనుంచి బ్రిటిష్ కార్యాలయం మార్పు

కెయిరో, ఫిబ్రవరి 10: బ్రిటిషువారు తమ మధ్యప్రాచ్య సైనికకార్యాలయాన్ని కెయిరో నగరంనుంచి సూయజ్ కాల్వ సమీపంలోవున్న ఫయిద్ పట్టణానికి మార్చివేయడం ప్రారంభించారు. అధికసంఖ్యాకులు, ఫైళ్లు వేసుకొని పెద్ద లారీదళాలు కెయిరోనుంచి బార్లుతీరివెళ్లిపోతున్నవి. ఈ కార్యాలయానికి స్థిరమైన ప్రదేశం దొరకడానికి 1949 వరకూ పట్టవచ్చు. అప్పటివరకూ తాత్కాలికంగా ఫయిద్‌లోనే పనిచేస్తుంటుంది. ఫయిద్ ఎడారి ప్రాంతంలో కెయిరోకు 70 మైళ్లు ఈశాన్యంగా వున్నది.

కాంగ్రెసు విచారణ సంఘము

లాహోరు, ఫిబ్రవరి 10: కాశ్మీరు సంస్థానములో జరిగిన అత్యాచారాలను విచారించడానికి జయరాందాస్ దౌలత్‌రాము, అబ్దుల్‌గని శ్రీ ప్రకాశులను కాంగ్రెసువారు నిర్ణయించినట్లున్నా వీరు ముగ్గురున్నూ మార్చినూసను రెండోవారములో కాశ్మీరువెళుతారనన్నీ తెలుస్తూ ఉంది.

యానికి రాలేదట

కర్తవ్యాన్ని గురించి లండన్‌తో వైస్రాయి సంప్రతింపు

బ్రిటిష్ రాజకీయవర్గాల వేదాభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 10: రాయిటర్ విలేఖరి ఫ్రేజర్ సైటన్ ఇలా వ్రాస్తున్నాడు: ముస్లిములకు రాజ్యాంగపరిమితులను బహిష్కరించి కాబట్టి ఆ పార్టీకక తాత్కాలిక ప్రభుత్వంలోకూడా నిలవడానికి అర్హతలేదని కాంగ్రెసుపార్టీవారు అభిప్రాయపడుతున్నట్లు జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన లేఖ, వైస్రాయిద్వారా స్టేట్ కార్యదర్శి పెథిక్‌లారెన్సుకు అందిందని, ఇవాళ లండన్లోని అధికారవర్గాలను విచారించగా నిర్ధారణ అయింది.

జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన ఈ లేఖను పురస్కరించుకొని లండన్‌లోని అధికారవర్గాలన్నీ వైస్రాయికీన్నీ ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవని తెలుస్తున్నది. కాని జవహర్‌లాల్ నెహ్రూకు లండనునుంచి ఇంతవరకు ప్రత్యుత్తరం పంపబడలేదు.

ప్రభుత్వానికి నెహ్రూ ఈవిధంగా ఉత్తరం వ్రాశాడన్నవార్త తెలియగానే, దేశంలో బ్రహ్మాండంగా ఉద్యోగానం బయలుదేరింది.

బ్రిటిషు ప్రభుత్వపథకంలోనే కొన్ని మార్పులు చేయబడవచ్చునని, భారతదేశానికి బ్రిటిషుమంత్రి ఒకరు త్వరలోనే బయలుదేరి వెళ్ళవచ్చునని పలువురు పలువిధాలుగా ఊహాగానంచేశారు. కాని విశ్వసనీయవర్గాలలో భోగట్టా చేయగా, తేలినదేమంటే:-

జవహర్‌లాల్ నెహ్రూ ఉత్తరాన్ని పురస్కరించుకొనిగానీ సంస్థానాధిపతుల యూ ప్రజాపరిమితులయొక్క యూ రాయబారవర్గాలకు కుదిరిన సమాధానఫలితంగా సంస్థానాలు రాజ్యాంగ పరిమితులలో పాల్గొనడానికి అవకాశం ఏర్పడిందని దరిమిలాను వచ్చిన వర్తమానాన్ని పురస్కరించుకొని గాని బ్రిటిషుమంత్రివర్గం సమష్టిగా ఇంతవరకు ఎటువంటి చర్చలు జరుపలేదు. అయితే భారతదేశ కార్యదర్శి మాత్రం పరిస్థితిని అత్యంతశ్రద్ధతో పరిశీలిస్తున్నారు. కాబట్టి బ్రిటిషుప్రభుత్వం ఇక భారతదేశ పరిస్థితి గురించి ఏతీరునైనా చర్చజరిపి నిర్ణయానికి రావచ్చును.

2. భారతదేశానికి మంత్రివర్గంలో ఒకరిని పరిపాలని బ్రిటిష్‌ప్రభుత్వం ఉద్దేశపడుచున్నట్లు తమకు తెలియదని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

3. భారతదేశంలో తాము జనుసరించవలసిన విధానంవిషయమై అధికారకటన చేయడానికి బ్రిటిషు ప్రభుత్వం ఇంతవరకు ఏర్పాట్లు చేయలేదు; కాని అనుదినమూ భారతదేశపరిస్థితి తాడుమారుతున్నందున ఇటువంటి ప్రకటన ఏతీరున జరిగినా జరగవచ్చును.

ఇప్పటి పార్లమెంటుసభ్యుల దృష్టి అంతా దేశంలో ఏర్పడిన బొగ్గు కరువు మీదనే కేంద్రీకృతమై యున్నందున భారతసమస్య వారికి అంతగా పట్టలేదు. కాని భారతదేశ వ్యవహారాలను అలవాటుగా పరిశీలించే పార్లమెంటువర్గాలలో మాత్రం, జవహర్‌లాల్ నెహ్రూ ఉత్తరం వ్రాశాడన్నవార్త, చాలా సంచలనం కలిగించింది. రాజకీయవర్గాలలో రెండువర్గాలు కనిపిస్తున్నవి: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయాలను ఆపరచేవారొకందరూ; లీగులేని రాజ్యాంగపరిమితులు నిష్ప్రయోజనమని వాదించేవారు కొందరూ కాని పార్లమెంటు సభ్యులలో ఎవరూ భారతదేశంగురించి ప్రస్తుత పరిస్థితిలో దీర్ఘంగా ప్రకటన ఏదీచెయ్యడానికి ఇష్టపడడంలేదు.

లీగు రాజ్యాంగ పరిమితులలో చేరకపోతే తాత్కాలిక ప్రభుత్వం లోంచి కూడా వైదొలగవలెనని కాంగ్రెసు కాబినెట్ ప్రతిపాదనకు బ్రిటిషు ప్రభుత్వం ఎటైనా కొన్ని పరిస్థితులలో అంగీకరించడానికి అవకాశం ఉన్నదా? ఈ విషయమై పార్లమెంటు సాధారణ సభ్యులలో ఎవరూ ఒక నిస్పష్టమైన సమాధానం చెప్పగలిగినట్లు కనిపించడంలేదు. పార్లమెంటు రాయబారదళ సభ్యులుగా భారతదేశం వెళ్లివచ్చిన ఒక కన్సర్వేటివ్ సభ్యుడు ఇలా అన్నాడు. ఇకడు ఇటీవలనే మళ్లీ ఒకసారి భారతదేశం వెళ్లివచ్చాడు):— ఉభయపక్షాలకు సమాధానం కుదర్చడానికి ఇప్పటికీ కొంత అవకాశం ఉన్నదని భావించేవర్గంలో మనం రాజ్యాంగ పరిమితులమీద ఆధారపడడంకంటె తాత్కాలిక ప్రభుత్వం ద్వారానే ఈ పనిని సాధించవలసి ఉంటుంది. తాత్కాలిక ప్రభుత్వంలో ఉభయపక్షాలు పాల్గొంటూ ఉండడంవల్ల సహకార సద్భావాలు అభివృద్ధి అవుతేగాని అన్యథా అవడానికి వీలులేదు.

తాత్కాలిక ప్రభుత్వంలో ఈ సంతతి సాహచర్యంవల్ల భవిష్యత్ రాజ్యాంగం ఎలాగుండాలి. అన్న విషయమైనా కూడా ఉభయపక్షాలకు క్రమేపీ సుముఖం కుదరకతప్పదు. నిజానికి ప్రస్తుత ప్రభుత్వం భారతదేశంలోఉన్న వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. సమీపభవిష్యత్తులో నియమింపబడే ప్రభుత్వాలకన్న అధికారాలు అన్నీకూడా ఈ తాత్కాలిక ప్రభుత్వానికి ఉన్నవని చెప్పవచ్చును."

రాష్ట్రకమిటీలకు కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

కటకం, ఫిబ్రవరి 10: కాంగ్రెసు ప్రెసిడెంటయిన ఆచార్య కృపలానీ గారు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలకును, కాంగ్రెసు మంత్రివర్గములకును ఈ క్రిందిరీతిగా హెచ్చరికచేస్తూ ఒకయాదాస్తును జారీచేసిరి.

ఆయా రాష్ట్రాలలో కాంగ్రెసువాళ్లు రెండు ముఖాలుగా వ్యవహరిస్తోంది. కాంగ్రెసువర్గము ఒకవైపున ప్రభుత్వాధికారం వహించి ప్రజాశాంతి రక్షణలను కాపాడుచున్నది. మరొకవైపున ప్రజాసామాన్యముయొక్క స్వాతంత్ర్యమునకై పోరాడుచు పనిచేయుచున్నది. కాంగ్రెస్ యీ రెండు చేతులతో పని చేయుచున్నప్పుడు రెండున్నూ ఏకసంకల్పంతో కలిసి పని చేస్తేనే సమర్థముగా రెండు వ్యవహార శాఖలలోను పనిచేయ గల్గుట సంభవించును.

ప్రజాసామాన్యముయొక్క క్షేమాభివృద్ధికై జరుగవలసిన నిర్మాణ కార్యక్రమములో ఉభయ వర్గాలు కలిసి పనిచేయుటకు చాలా అవకాశమున్నది. మంత్రివర్గములలో ఉండేవారున్నూ, కాంగ్రెసు కమిటీలలో ఉండేవారున్నూ అందరూ కాంగ్రెసు మహాసభ యొక్క క్రమశిక్షణకు బద్ధులై వ్యవహరింప వలసినవారే. ప్రజానేవ విషయములో ఉభయులు ఒక్కటే లక్ష్యముతో పనిచేయవలెను.

ఏ రాష్ట్రములలో నైనను కాంగ్రెసు పక్షమంత్రి అవలంబించుచున్న వ్యవహారశైలి ప్రజాక్షేమమునకు విరుద్ధముగా నున్నదని కాంగ్రెసువాదులు కెరటికైనను తోచిన యెడల ఆ విషయమును రాష్ట్రములోని కాంగ్రెసు సంస్థద్వారా ఆ మంత్రికి తెలియజేయవలెను. రాష్ట్రీయ కాంగ్రెసు సభనున్నూ మంత్రికిన్ను ప్రధానాంశములలోనే అభిప్రాయభేదం కల్గినప్పుడల ఆ విషయమును అ. భా. కాంగ్రెసు వర్కింగు కమిటీకి నివేదించవలెను. ఈ విధముగా వ్యవహరించుటవల్లనే కాంగ్రెసు సంస్థయొక్క మర్యాదను గౌరవమును కాపాడుటకు వీలగును కాంగ్రెసు ప్రతికూలురైనవారి ఆటలు సాగకుండ చేయవీలగును.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన

ప్రధాని ప్రకాశంగారు పత్రికాప్రకటన

పాదించనున్న తీర్మానపాఠం

చెన్నపట్నం, ఫిబ్రవరి 11: భారతదేశ రాష్ట్రాలను భాషాప్రయుక్తంగా పునర్విభజించాలనీ, ఈ విషయమై ప్రజాభిప్రాయం వీలైనంత త్వరలో ఆలోచన జరపాలనీ కోరుతూ మన్నవాష్ట్రి ప్రభుత్వం తరపున గౌరవశ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారు ఒక తీర్మానాన్ని రాష్ట్రశాసన సభలో ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.

ఏ రాష్ట్రములో నైనను కాంగ్రెసు పక్షమంత్రి అవలంబించుచున్న వ్యవహారశైలి ప్రజాక్షేమమునకు విరుద్ధముగా నున్నదని కాంగ్రెసువాదులు కెరటికైనను తోచిన యెడల ఆ విషయమును రాష్ట్రములోని కాంగ్రెసు సంస్థద్వారా ఆ మంత్రికి తెలియజేయవలెను. రాష్ట్రీయ కాంగ్రెసు సభనున్నూ మంత్రికిన్ను ప్రధానాంశములలోనే అభిప్రాయభేదం కల్గినప్పుడల ఆ విషయమును అ. భా. కాంగ్రెసు వర్కింగు కమిటీకి నివేదించవలెను. ఈ విధముగా వ్యవహరించుటవల్లనే కాంగ్రెసు సంస్థయొక్క మర్యాదను గౌరవమును కాపాడుటకు వీలగును కాంగ్రెసు ప్రతికూలురైనవారి ఆటలు సాగకుండ చేయవీలగును.

శాంతి ఒడంబడికల సంతకాలు

పారిస్, ఫిబ్రవరి 10: ఇవాళ ప్రొద్దున సరిగా 10 గం. 32 ని.కు (సాయంత్రం 4 గం. 27. భారత కాలమానం) ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరపు శాంతి ఒడంబడికలలో మొదటివానిమీద సంతకాలైనవి. ఇది ఇటలీ ఒడంబడిక ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో భారతదేశ హైకమీషనర్ అయిన సర్ సామ్యూల్ రంగనాథన్‌తో సహా మొత్తంమీద 20 మంది మిత్రరాజ్య ప్రతినిధులు హాజరైనారు. ఇటలీ ప్రతినిధి అఖరున సంతకం పెట్టాడు. రుమేనియా, బల్గేరియా, ఫిన్లాండు శాంతి ఒడంబడికలమీద కూడ ఇవాళే సంతకాలు జరిగిపోతాయి. పోలెండు ప్రతినిధి సమయానికి రాలేకపోయినాడు; ఇకడు ఒడంబడికమీద రేపు సంతకం చేస్తాడు. ప్రతినిధులందరూ ప్రొద్దున 10 గంటలకు సమావేశమైనారు; ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్ట్ ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, భయంకరమైన ప్రపంచ సంగ్రామము, ఇన్నాళ్లుగా ప్రజాకోటి అనుభవించిన దుర్భర యాతన నేటికి సమాప్తమైనదని అన్నాడు.

ఇటలీ ప్రతినిధి అయిన సొలాన్గ్రా శేషి చూస్తూ లిబాల్ట్ ఇలా అన్నాడు:— "శాంతిఒడంబడిక మీద సంతకం చేయడం అంటే, అందులోని పరతులను యథావిధిగా నెరవేర్చడానికి పూనుకోవడం అన్నమాట. ఇటలీ ప్రతినిధి నిశ్చలంగా విని, బహుశా ఆడుతులు చేసుకుంటూ బల్లమీద గట్టిగా వత్తి సంతకం చేసివచ్చాడు.

అనంతరం అతడు బైటికి వచ్చినతరువాత రాయిటర్ విలేఖరితో ఇలా అన్నాడు:—ఇప్పుడు నేను సంతకం చేసివచ్చిన పార్టీ మొదటిసారిగా ఒడంబడిక అనిపించి ఇటలీమీద పలుతంగా విధించిన పరతులు అవి."

ఇటలీ ఒడంబడికమీద సంతకాలు జరిగినతరువాత రుమేనియా, హంగరీ, బల్గేరియా ఫిన్లాండ్లతో ఒడంబడికలమీద సంతకాలైనవి.

విదేశచలామణి వ్యయపరిమితి బిల్లుకు కేంద్రశాసనసభామోదము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: విదేశీయ మారకంతో లావాదేవీలను పరిమితం చేయాలని కోరుతూ తాను ప్రతిపాదించిన బిల్లుకు సంబంధించిన వివరాలను భారత ప్రభుత్వ ఆర్థికశాఖా మంత్రి లియాఖత్ ఆలీఖాన్ యివ్వాళ శాసనసభలో విశదపరచుతూ ప్రసంగించాడు.

అంతర్జాతీయంగా కొల్లి చేయవలసిన లావాదేవీల విషయంలో, స్టెర్లింగు బహుమతి మారకానికి పనికిరానివి లియాఖత్ అన్నాడు

బిల్లు ఆశయం చాలా విస్తృతమైనదనీ, ఒకలోటు నుంచి మరొక లోటికి ప్రయోజన కూన్యంగా జరిగే ద్రవ్య కదలికలన్నిటిని పరిమితం చేయడానికీ, మన విదేశీయ వర్తకాన్ని తత్సంబంధమైన ద్రవ్యమారకాన్ని పరిశీలించడం అవసరమని లియాఖత్ అన్నాడు.

బిల్లును ఆశయాలను, ప్రయోజనాన్ని గురించి మాటాడుతూ లియాఖత్ యిలా ప్రసంగించాడు.

"విదేశ ద్రవ్య మొత్తం చెల్లింపుల నన్నింటిని పరిమితం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి గాని లేక ప్రభుత్వ విధానాన్నమనుసరించి పరిపాలనే రిజర్వుబ్యాంకుకు గాని లేదు. కేవలం ద్రవ్యసంచలనంపై తప్ప మిగతావాటన్నింటిపైనా ఉన్న ఆంక్షలను తొలగించాలనే ప్రభుత్వ విధానం. ప్రస్తుతము అమలులోవున్న విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుంది. ఈ విధానం తగిన లైసెన్సులంటే, దిగుమతులకు చెల్లించవలసిన మొత్తాలను, కరెంటు వ్యాపారానికి సంబంధించిన లాభాలు మూర్పిడి, వడ్డీ, కమీషను, ఇన్‌ష్యూరెన్సు ప్రీమియములు, విదేశాలలోని వసించేవారికి పంపడానికి ఈ బిల్లు అనుమతిస్తుంది. అదిగాక యితర దేశాలకు పంపే పటుంబ పోషణా వ్యయం, ప్రయాణ ఖర్చులు, ప్రావిడెంటు ఫండ్లు వీటిని కూడా పంపుకొనుటకు యీ బిల్లు అభ్యంతర పెట్టదు.

ఈ దేశం వలసవచ్చి యిక్కడ నివసిస్తున్నవారు యితర దేశాలలోని తమ వారికి పంపే మొత్తాలగూడా అనుమతించ జడతాయి కొన్ని నిబంధనలకు లోబడి ఉంటే, వర్తమాన కాల్పనిక వ్యవహారానికి సంబంధించిన చిల్లర మొత్తాలను యితర దేశాలకు పంపుకొనుటకు యే విధమైన ఆటంకం కల్గించకుండా ఉండవచ్చు మన అభిమతం ఈబిల్లులో సూచించబడ్డ ఆంక్షలవల్ల కొన్ని యిబ్బందులు సంభవించే విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. కాని ప్రస్తుతానికి దిగుమతి కంట్రోలువిధానాన్ని విదేశీయ ద్రవ్య మారకవ్యయాన్ని పరిమితం చేయడానికి సంబంధించినంతవరకు—కొనసాగించడం అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. దేశీయ పారిశ్రామికాభివృద్ధికి అత్యవసరమైన యంత్రసామగ్రిని మనం దిగుమతిచేసుకోవలసిన యీ తరుణంలో, మన ద్రవ్యాన్ని అనవసరమైన వస్తువుల

(2-వ పేజీ చూడుడు)

FAVRE-LEUBA
వేళ ముఖ్యమైనది
ఇసుక గడియారాలూ, ప్రొద్దు తిరుగుడు యంత్రాలూ - ఆ రోజులు గతించినవి - ఇప్పుడు కాలము నిమిషములయినది. అందుకనే అందరూ ఫేవర్ - లూబా గడియారమునే కోరెదరు. అది మూపులకు అందముగా నుండి సరియైన టైమును గ్యారంటీగా చూపుతుంది. దురదృష్టవశాత్తూ, ఫేవర్-లూబా గడియారములు ఇంకను ధారాళముగా దొరకుట లేదు. కాని కొద్దికాలములోనే మరల అవి విరివిగా దొరుకగలవు.

FAVRE-LEUBA
ఫేవర్-లూబా అండ్ కంపెనీ లిమిటెడ్ * బొంబాయి * కలకత్తా.

పంజాబు రాష్ట్రంలో అనేకచోట్ల హర్తాళాలు; ఊరేగింపులు; అరెస్టులు

లాహోర్ హైకోర్టుపై లీగ్ జెండా

లాహోరు, ఫిబ్రవరి 10: పంజాబు రాష్ట్ర ప్రభుత్వము యీక్రిందిరీతిగా నేటి సాయంకాలమొక ప్రకటనచేసెను.

ఈనెల 9వ తేదిన లాహోరుపట్టణంలో మాల్‌వద్ద పెద్ద ఊరేగింపు జరిగెను. 100 మందికి పైగా అరెస్టు చేయబడుతలెనని కోరుచు ముందుకువచ్చిరి. కాని వారందరు కొంతసేపైనప్పిమ్మట విడుదల చేయబడిరి. ఈ ఊరేగింపులోని జనులు తిరిగి నగరంలోనికి పోవుచుండగా బీడెను రోడ్డువద్ద ఒక యింటిమీదనుండి ఎవరో రాయి నొకటి విసరిరి. అరాతిదెబ్బకు ఊరేగింపులో నొకడు చనిపోయెను

నేడు లాహోరునగరమందంతటను ముసల్మానులు హర్తాళము చేసిరి నగరములో అనేక ప్రాంతాలలో చిన్న గుంపులుగాను పెద్ద గుంపులుగాను ఊరేగింపులు జరిగినవి. ఒక్కొక్క ఊరేగింపులో వందమందలు చేయివరకు జనసమూహం కలదు.

లాహోరులోని ఇస్లామియా కాలేజి ప్రిన్సిపాలు అగు ప్రొఫెసరు ఉమరహాయతు మాలికుగారు ప్రజారక్షణ ఆర్డినెన్సు ప్రకారము నిర్బంధింపబడియున్నారు. ఈ రీతిగా విచారణలేకుండా నిర్బంధించియుంచుట న్యాయమనియు ధర్మమనియు వారికి గౌరవవిచారణ జరుగవలెననియు కోరుచు లాహోరు హైకోర్టులో పిటీషను దాఖలు చేయబడెను. ఈ పిటీషను విచారణ జరగుచుండగా హైకోర్టు ఆవరణలోనికి విద్యార్థులు తిరితిరులు పెద్దసంఖ్యలో చేరి అల్లరిచేయ నారంభించిరి. మూలకద్దరహదారి సాగకుండా నిరోధింపబడెను. పోలీసువారు చాలా పర్యాయములు జనాన్ని చెదరగొట్టుటకు కన్నీటివాయువు ప్రయోగించిరి. హైకోర్టులో పనిచేసే ఉద్యోగస్తులకు కూడా ఇందువల్ల చాలా యిబ్బందికలిగెను.

రాతిదెబ్బవల్ల చనిపోయినవాని అంత్యక్రియల సందర్భమున ప్రార్థనాసమావేశమొకటి విశ్వవిద్యాలయభవన ఆవరణలో సాయంకాలము జరుపబడెను 6 వేలమంది లేదా 7 వేలమంది అతట సమావేశమైరి. వీరిలో మూడోవంతు జనం సమాధిభూమి వరకు ఊరేగింపుగా వెళ్లిరి. మిగిలినవారు తిరిగి నగరంలోనికి వెళ్లిరి.

అమృతసరు నగరంలో మామూలు వర్తకులుగా రెండు ఊరేగింపులు జరిగెను. విపరీత విషయములేమియు జరగలేదు. గురుదాసపూరునుంచిగాని మేర్రా నుంచిగాని, గుజరన్‌వాలానుంచిగాని, పయాలూ కొట్టవుంచిగాని ప్రత్యేకవార్త లేమియు లేవు.

జలంధరులో సుమారు 7 ముస్లిం ఊరేగింపులు జరిగెను. ఒక్కడుమాత్రం అరెస్టు చేయబడిరి. ఖర్తార్పూరులో ఒక ఊరేగింపు జరిగెను. కాని అరెస్టులేమియు జరుగలేదు లూధియానాలో 40 మంది ఊరేగింపు జరిపిరి. వీరిలో చాలామంది పిల్లలే.

అంబాలా నగరంలో ఊరేగింపు జరిగెను. 7 మంది అరెస్టుచేయబడిరి. అరెస్టు చేయబడినవారందరూ పాటియాలా సంస్థానమునుండి వచ్చిరి. అంబాలా కాంటోన్మెంటులో ఊరేగింపు జరుగలేదు.

ముల్తానులో 200 మంది ఊరేగింపుగా బయలుదేరిరి. ఖానేవాల్‌వద్ద 300 మంది ఊరేగింపు జరిపిరి. కాని అరెస్టులు జరుగలేదు.

ఢిల్లీనుండివచ్చిన రెండు ముస్లింలీగు వాలంటీర్లు ఫెరోజ్‌పూరు రైల్వేస్టేషను వద్ద శనివారంనాడు అరెస్టుచేయబడిరి.

ముస్లింలీగుజెండా

లాహోరు హైకోర్టులో ఇస్లామియా కాలేజి ప్రిన్సిపాలు యొక్క పిటీషను

(2-వ పేజీ చూడుడు)

ప్రకటన

మద్రాసు హైకోర్టు ఒరిజినల్ సైడు

పి. సి. నెంబరు 34/1947.

పిటిషనరు : పోకల వీరరాఘవులు నాయుడు.

పిటిషనరు తన చెల్లెలును లేటు కనకపల్లి ఆదినారాయణరావునాయుడు లేక తమ్మన్న భార్యయు అగు కనకపల్లి పాపాయమ్మ మద్రాసులో వుండి 1946-వ సంవత్సరం మే నెల 18-వ తేదిన చనిపోయిన దనిన్ని, ఆమెకు బిడ్డలు లేరనిన్ని, వీలునామా లేకనిన్ని, ఆమెకు తనకంటే సమీపవారసులు లేదనిన్ని, ఆమె పేరట మద్రాసు జనరల్ పోస్టు ఆఫీసు సేవింగ్సు బ్యాంకులో నిలవ వున్న రూ 2,611/- లు తాను బాబట్టు కొనుటకై తన పేరట సక్సెషన్ సర్టిఫికెటు దయచేయమనిన్ని పిటిషనరు ప్రార్థించు చున్నాడు గనుక యీ పిటిషను హైకోర్టులో 1947-వ సంవత్సరము ఫిబ్రవరి నెల 20-వ తేదిన పొద్దుటము 11 గంటలకు విచారింపబడును. కనుక దీనికి ఆక్షేపణ చేయు వారు యెవరైనా వుంటే వారు నాటి దినమున హైకోర్టుకు హాజరు కావలెను.

సి. లోగనాథ ముదలియార్,
1-2-1947. పిటిషనరు అడ్వొకేటు.
47, లా ఛేంబరు, మద్రాసు.

వేలము

మద్రాసులో గవర్నమెంటు వేలముదారులైన చారీ అండ్ కో, వారికే, D. R. C. (D) వారి యిష్ట్రక్షన్సుక్రింద, అవడిలోని ఎం. టి. కాల్వేజి డిపోవద్ద యీ నెల 17, 18 తేదులలో రోజూ ఉదయము 10 గంటలకు పెద్దమొత్తములలో చెవర్లెట్, ఫోర్డు-3 టన్నులు, 30,15 Cwts, ట్రక్కులు, జీపులు, మోటారు సైకిళ్ళు ఎం. టి. కాంపానెంట్సు, ఖడి భాగములు బహిరంగ వేలములో అమ్మబడును

ఎక్కువ మ్రానుసామానులగు బీరువాలు, బట్టలుంచు చెస్టు ఆఫ్ డ్రాయర్సు, ఆఫీసు మేజాలు, టీపాయిలు, పుస్తకములుంచు అడ్డాలతలుపు బీరువాలు, పలురకముల కుర్చీలు, బెంచీలు, బల్లలు, ఐసుపెట్టెలు, అశోక దినుసుల మంచములు, పరుపులు, పనిముట్లపెట్టెలు, భోజనముచేయు బల్లలు, ఇంకను అనేక రకముల సామానులు, బడులకు, హోటళ్ళకు, క్లబ్బులకు, ఆసుపత్రులకు, ఆఫీసులకు ఉపయోగపడు సామాను లన్నియును, 1947-వ సంవత్సరం ఫిబ్రవరినెల 17, 18, 19-వ తారీఖులలో ఉదయం 10 గంటలు మొదలు, శాకివాడి ఆసిస్టెంటుగారి వద్ద ఇంజినీరువారి స్టోర్సులో మద్రాసు గవర్నమెంటు వేలము దారులగు గాలి కంపెనీవారు బహిరంగముగా వేలము చేయుదురు. వేలము జాబితాలు కోరువారలకు పంపబడును.

వేలము అమ్మకము

కట్టడముల సూపర్ స్ట్రక్చరు

మద్రాసులోని D.A D. L. H. & D

సర్వేసు వారి యిష్ట్రక్షన్సు క్రింద-కాళ్వేటినగర్, తడుకు, కాళహస్తి, పోలింగర్, రేణిగుంట, పుత్తూరు, నగరిపద్ద యీ నెల 18-వ తేదీనుండి పెంకుటిండ్ల పైభాగములతగయిన, యితర ప్రయోజన కర పరికరములు భారీ ప్రమాణములలో గల W/D అస్తులు, మద్రాసు గవర్నమెంటు వేలముదారులైన చారీ అండ్ కో వారిచే బహిరంగ వేలములో అమ్మబడును. రేణిగుంట వద్ద, కాళ్వేటినగరములో యీనెల 18 తేదీ ఉదయము 11-30 గంటలకు ఆరంభింపబడును. వివరాలవివరములు వేలముదారుల నుండి తెలిసికొనవచ్చును.

ఓమ్ :

శ్రీయాగంటి మహాక్షేత్ర ఆర్యవైశ్య అన్నసత్రము

ఆర్యవైశ్య సోదరసోదరీమణులారా!

కర్నూల్ జిల్లా బనగానిపల్లె స్టేటులో వుండిన శ్రీ యాగంటి మహాక్షేత్రములో ప్రతిసంవత్సరం మాఘ బ 13 లు నుంచి బ 80 లు వరకు జరుగబోవు బ్రహ్మోత్సవములో మూడురోజులుగల అన్నసత్రము 1942 సంవత్సరము స్థాపించబడి ఆర్యవైశ్య భక్తులు ద్రవ్యసహాయముతో యేటేటా జరుపబడుచున్నది. గాన ఈ మహాక్షేత్రమునకు వచ్చు ఆర్యవైశ్య సోదరసోదరీమణులందరు ఈ అన్నసత్రమునకు విచ్చేసి మా చేయు భోజనలాంఛనాలాదిత్కారములను స్వీకరించి మమ్మానందింపజేయగోరుచున్నాము.

శ్రీయాగంటిమహాక్షేత్రఆర్యవైశ్య అన్నసత్ర పరిపాలనాసంఘం,
బనగానిపల్లె సంస్థానము.

కుష్ఠు బోలి

మలబారుదుంపతో మహాబలాఢ్యరసాలి చికిత్సచేయబడును. వివరములకు: యస్. కుప్పుస్వామి అండ్ కో., గోపాలకృష్ణ, కుప్పుగోబారి (Via) తపాలు. M. S. M

గంటల పంచాంగం

వ్యయ సం॥ మాఘ బ॥ సప్తమి 1947 వరకు ఫిబ్రవరి 12 బుధవారం

బు॥ సప్తమి ప 2 30 వ్యా 7-18 వర్జ్యం ప 1 23 ల 3-9 బ.

బు॥ అష్టమి ఫిబ్రవరి 13 గురువారం నకు అష్టమి సా 4 35 విశా ప 9-36 వర్జ్యం ప 2 5 ల 8.58 బ.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ మాఘ బ॥ సప్తమి

బుధవారము

విదేశమారక పరిమితి

విదేశ మారక లావాదేవీలను పరిమితమొనర్చు బిల్లును కేంద్ర శాసనసభ ఆమోదించుట వలన పి. జె. గ్రిఫిత్సుగారు రచనట్లు భారత దేశము ఆర్థికరంగములో మొట్ట మొదటిసారిగా స్వతంత్రాధికారముతో వ్యవహరింప గలిగినది. దీనికి ఖజానాసభ్యుడైన లియాకత్ అలీఖాన్‌గారిని అభినందింపవలెనను మనుసుబేదారుగారి అభిప్రాయముతో అందరు ఏకీభవించెదరు.

భారతదేశమున కున్న విదేశ మారక ధనవ్యయము పరిమితము చేసి, "దేశ పారిశ్రామిక అభివృద్ధికి ఉపయోగపడు పెద్ద ఎత్తు యంత్రములను కొనుటకు అనవసరమైన, అతివ్యయముతో కూడిన భోగవస్తువులను కొనకుండ" జాగ్రత్తగ చూచుటే ఈ బిల్లు ఉద్దేశము. అనగా భారతదేశ ధనము దేశ ఆర్థికసంపదను అభివృద్ధిచేయు సామగ్రిని కొనుటకే ఉపయోగపడునట్లు ప్రభుత్వము చూడగలదు. ఖజానా సభ్యుడు తెలిపినట్లు దేశ దిగుమతి విధానమునకు దీనికి సంబంధము లేదు. ప్రస్తుత అవసరములను సాకుతో ధనము విదేశములకు పోకుండ నిరోధించుట తప్ప వేరుకాదు.

భారతదేశ నాణెమైన రూపాయి బ్రిటనుపౌనుతో ముడిపెట్టబడి యుండుటవల్ల దాని మారకము రేటు పౌనుయొక్క మారకము రేటుతో మారుతూ వచ్చినది. మిగత దేశముల చలామణితో రూపాయికి ప్రత్యక్షసంబంధము లేక సహజమారకపు విలువ ఏర్పడలేదు. భారతదేశ వ్యాపారమంతయు బ్రిటను పౌనుమూలముగనే జరుగుతూ వచ్చినది అకారణముగ భారతదేశమునకు లభ్యమైన విదేశ చలామణి అంతయు పౌను రూపకము గనే యుండి దానిని అవసరమైన ఇతర దేశ చలామణికి మార్చుకొన అవసరమేర్పడినది. బ్రిటను ఆర్థిక శక్తి పూర్వమున్నంత ఔన్నత్యముగ లేని కారణముగ పౌనును కేలికగా మార్చుకొనుటకు వీలు కలుగలేదు. అందువల్లనే "స్టర్లింగ్ ప్రాంతము" (పౌను చలామణిలో ఉన్న ప్రాంతము) కానటువంటి దేశములనుండి సరకును దిగుమతి చేసికొనుటకు పూర్వ కేంద్రప్రభుత్వము అంత ఉత్సాహము చూపెడి కాదు. స్టర్లింగునియవల రూపమున భారతదేశమున కివ్వవలసిన మొత్తము తగ్గుటకు అవకాశము కలుగును. ఇతరదేశము లందు ముఖ్యముగా అమెరికాయందున్న డాలరు మొత్తములను బ్రిటను స్వప్రయోజనములకు వినియోగించుటకు వీలుండును.

ఏవో కొన్ని సందర్భములలో తప్ప స్టర్లింగు చలామణి విషయమున కూడ పరిమితులను ఏర్పాటు చేయ ఖజానాసభ్యుని బిల్లు కోరుచున్నది. "ఇంతవరకు స్టర్లింగు ప్రాంతములందు నిర్నిబంధముగా పెచ్చించుటకు అనుమతి నివ్వవలసినదని రిజర్వుబ్యాంకుకు చెప్ప ప్రస్తుతము ప్రభుత్వ ఉద్దేశము. అయినప్పటికి పెద్ద మొత్తములను విచ్చలవిడిగా ఉపయోగించుటకు సాధ్యముకాని పరిస్థితి ఏర్పడ వచ్చు. ఎందువల్ల నంటే అది సాధ్యమగుట కాదు. అనునది మన వర్తక (విదేశ) లావాదేవీలలో ప్రతికూల అనుకూల పరిస్థితిమీద ఆధారపడి ఉంటుంది. ఆ విషయమును గుర్తించుట అవసరము." అని ఖజానాసభ్యుడు తెలిపెను. అందువల్ల పెద్ద ఎత్తు లావాదేవీల సందర్భములలో స్టర్లింగు కూడ బహుముఖముగా సులభముగా మార్చుటకు వీలు లేదు. ఈవిధమైన పరిమితులను ఏర్పరుచుటవల్ల స్టర్లింగు ప్రాంతములనుండి సాధారణదిగుమతులు తగ్గుటకు అవకాశమున్నది. పెద్ద యెత్తుయంత్రములు కావలెనను చున్న భారతదేశకోర్కెకు ఇది ప్రయోజనకారి కావచ్చును. దేశములోని బ్రిటిషు పెట్టుబడిని సరిపుచ్చుకొనుటకు స్టర్లింగు విని యోగపరచుటకు అభ్యంతరము ఏర్పరచే పరిస్థితి రాకపోవచ్చునని తెలిపిరి. బ్రిటిషువారు దానికి విముఖులైన తప్ప అదిరాదు.

అదీకాక భారతదేశము నూతన ప్రతిపత్తిని పొందనున్నది. తాత్కాలిక ప్రభుత్వస్థాపనతో కొంతవర కపుడే అది సిద్ధించినది. అందువల్ల మారక వినియోగ పరిమితి స్టర్లింగు ఏరియాలలోని దేశములకు వర్తించదనుట అసహజము. ఈప్రాంతమునుండి విడిపోవ భారతదేశము అతి శీఘ్రకాలములో నిర్ణయించవచ్చును.

అమెరికా బ్రిటనులు చేసికొనిన ఒడంబడిక ననుసరించి ఇతరులకు లభ్యమైన స్టర్లింగును తాత్కాలిక వ్యవహారములకు ఏ చలామణికైనా మార్చుకొనుటకు వీలున్నది. కాని పెద్ద లావాదేవీలకు వీలు లేదు. భారతదేశము తన ఎగుమతులకు మారకమునకు వీలున్న చలామణి రూపమున వచ్చునో రాదో అన్న అనుమానమున్నది. అందువల్ల అంతర్జాతీయ చలామణి నిధిసభ్యత్వము మూలమున ఏర్పడే బాధ్యతలను నిర్వర్తించ ప్రస్తుతము సిద్ధముగ లేదని తెలియజేసినది.

విదేశచలామణి వ్యయపరిమితి బిల్లు

(1 వ పేజి తరువాయి)

కొనుగోలుకు, విలాసవస్తువుల దిగుమతికి వృథాగా వినియోగపర్చకుండా ఉండేందుకు, దిగుమతికంట్రోలు లండాలని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. "ఈబిల్లులో ప్రభుత్వ దిగుమతి విధానానికి సంబంధించి యేమీ లేదు. కాని, దిగుమతుల విషయం మనకు అక్కర్లేనివరమైనవాటికి, ముఖ్యంగా పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే యంత్రసామగ్రి దిగుమతికే మన ద్రవ్యం వినియోగపడేటట్లు, అనవసరమైన దుబారా జరగకుండ చూచేటందుకు రక్షణ్యాన్యాంకుకు యీబిల్లు అధికారాల నిస్తోంది. అంతేగాని, ఈ యీ రకములైన వస్తువులను, యింత పరిమాణాన్ని దిగుమతి చేసుకోవలసి ఖచ్చితంగా సూచించబడలేదు. స్టర్లింగుప్రాంతంలో ఉన్న దేశాలకు, చెల్లించవలసిన మొత్తాలను స్వేచ్ఛగా యిక్కడనుంచి పంపడానికి అనుమతిస్తూ అవసరమైన ప్రకటనలను చేయాలని రిజర్వుబ్యాంకుకు ఆదేశాలిస్తుంది. ప్రభుత్వ ప్రధానోద్దేశ్యం. కాని స్టర్లింగుప్రాంతంలోని దేశాలకు చెల్లించవలసిన మొత్తాలను స్వేచ్ఛగా పంపుకొనే పద్ధతి, అనవధికంగా జరుగుతుందని మనం భావించరాదు. ఎందువేతనంటే, కరెంటు లావాదేవీలంటోను, పెద్దపెద్ద మొత్తాలను మనం పంపగల్గటం, మనకు తగినంత స్టెర్లింగు మూలధనగా లభించడంమీద (అంటే, యీ లావాదేవీలతో మనకు ప్రతికూలపరిస్థితి సంభవిస్తే జాబితా పద్దుజాబితాచేసుకొనటంతోగాని) ఆధారపడిఉంటుంది. అందువేత పెద్దపెద్ద మొత్తాలను చెల్లించవలసిన సర్వకూలు స్టెర్లింగుదేశాలపట్లనూడా కొన్ని ఆంక్షలను విధించే పరిస్థితి యేర్పడవచ్చు. కాని యేపరిస్థితుల్లోను, బ్రిటనుకు, తదితర స్టెర్లింగుదేశాలకు ఇండియానుంచి పంపవలసిన చిన్నచిన్న మొత్తాలపై (ప్రావిడెంటు ఫండు, మొ॥) ఆంక్షలు విధించే అవసరం ప్రభుత్వానికి కలుగుతుందని నేను తలంచలేను.

భారతదేశం తన ఎగుమతి వర్తకానికి కానలసిన మొత్తాలను, అత్యావశ్యకాల ద్రవ్యమానంలోకి మార్చబడే, ద్రవ్యరూపంలో సన్నిహిత భవిష్యత్తులో లభించగలవా, లేదా? అనే సందిగ్ధ పరిస్థితు లమలునందు దూదుట బట్టి, కొంతకాలంవరకు అంతర్జాతీయనిధి, బ్యాంకులలో తన కున్న సభ్యత్వము యొక్క బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించుటకు ఒప్పుకోకుండా ఉండడమే మంచిదని భారత ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది. ప్రభుత్వం అవలంబించే యీ వైఖరివల్ల, యీ అవాంతర ప్రాప్తి సమయంలో మనదేశానికి ప్రయోజనం కల్గగలదు. ఇంతకు వివిధదేశాల ద్రవ్యమారకాల మధ్య, మన రూపాయితో ఏకాబహుముఖమైన మారక విధానం పన్నేటట్లు ప్రయత్నించడానికి, ఆ తరువాత బరచోటి నుంచి, మరొక చోటికి ప్రయోజనకూన్యంగా ద్రవ్య సంచలనం జరుగకుండా తగిన ఆంక్షలను విధించడానికి యీ వైఖరి తోడ్పడుతుంది."

ఈ బిల్లును మనుసుబేదారు బలపరచు నూ మాట్లాడాడు. అంతర్జాతీయంగా భారతదేశాని కున్న లావాదేవీల విషయంలో కొంతకాలమువరకు యీ రకమైన ఆంక్షలుండడం అవసరమనీ, ఈ ఆంక్షలను కొన్ని దేశాలకు అమలుపర్చుమంటూ, స్పష్టంగా బిల్లులో పేర్కొనకుండా, యివ్వాళ్టి స్టెర్లింగు ప్రాంతంలోని దేశాలు రేపు అప్రాంతంలోనుంచి వైదొలగి పోవచ్చునని, భారతదేశం యీనాడు పరిణామదశలో ఉండుటచే, ప్రస్తుతం యెలాంటి ఒప్పందాలకు లోనుగాకూడదని, ఈ బిల్లు జరుపదంగా నిర్వహింపబడాలంటే విదేశవర్తకాన్ని కంట్రోలుచేయడం అవసరమని మనుసుబేదారు అన్నాడు. యూరోపియన్ సభ్యుడు గ్రిఫిత్ మాట్లాడుతూ, ఈ బిల్లును, యీ ఖరారాపాదించడం ద్వారా, చరిత్రలో ప్రప్రథమముగా భారతదేశం ఆర్థిక సార్వభౌమత్వాన్ని పొందగలిగిందని అన్నాడు.

1000 మంది జనసంఖ్యకల గ్రామాలన్నింటిలో సంస్థానాధీశ బోర్డులు పెట్టుటకు ప్రభుత్వంవారు ఉద్దేశించి రనియు, వారి జాబితాలన్ని పోటవారికి ప్రత్యేక ప్రాతినిధ్యం ఏర్పాటు చేయబడెననియు, ప్రస్తుత 650 మేజరు, 6700 మైనరు గ్రామపంచాయతీలు రాష్ట్రంలో నున్నవనియు నాగప్పగారికి బదులుగ మంత్రి డానియలు తెలుపుచూగారు చెప్పిరి.

హరిజనులు, అస్పృశ్యులుగా నుండుట కనుకూలంగా చట్టం మార్పు రాదాయనినాగప్పగారడుగ, ఆది ఆచారంగా (కస్టమ్) నిర్ణయించు కోవాలిగాని చట్టంలో చేర్పు వీలు లేదనిరి.

నెల్లూరులో వ్యవసాయ నూతులకు క్రొత్తవానికి రూ 8,59,848 లు ప్రాతవానికి రూ 3,60,798 లు ధన సహాయం చేయబడుచుండనియు, డిశంబరు 31 నకికి 923 పూర్తియయి, 582 పూర్తికానున్నవనియు, రిజర్వ్యూ మంత్రిగారు మణ్ముగంగారికి బదులుచెప్పిరి. దానిపై అనేక ఉప ప్రశ్నలు వేయబడెను. ప్రొటెస్టింగు ప్రశ్నకు సమాధానం యివ్వబడలేదని నాగప్పగారికి మంత్రి తెలిపాడు.

మధ్యవర్తులైన వర్తకులు తమధర్మములను సరిగా నిర్వర్తించని కారణంచేత వారలను తొలగించవలసివచ్చిందని రాఘవ మీనన్‌గారు బౌన్‌గారిప్రశ్నకు బదులు చెప్పిరి.

సర్ బౌన్:-వర్తకులు తమబాధ్యతలను సరిగా నిర్వర్తించలేకనే భావన ప్రభుత్వంవారి మనః కల్పితమేకదా?

స:-ఆప్రశ్న సమాధానం యివ్వబడ్డది.

శ్రీ స్వామినాథన్:- అన్నిరంగాలలో మధ్యవర్తులను తొలగించడం ప్రభుత్వ విధానమా!

జ:—కాదు.

శ్రీ యస్. యస్. వరదాచారి:-తన్నుగా ప్రవర్తించే వారిపై చర్య తీసుకోడం మాని సగటున వర్తకు లందరినీ తొలగింపపూనడం న్యాయమా?

స:-కంట్రోలు నియమాలు అనుసరించి లైసెన్సులు పొందినవారే చాలామంది యిపుడు వ్యాపారం చేస్తున్నారు. కావున అట్టివారిని తొలగిస్తే వ్యాపారానికి భంగం వాటిల్లునని అనుకోవలసిన పని లేదు.

ఇస్మేల్:-ఈ మధ్యవర్తులు చాలా కాలమునుండి వ్యవహరిస్తూ సంఘానికి ప్రయోజన కరమైన సేవ చేయుచుండిరి కదా?

స:—వారు ఉపయోగకరమైన విధమున వ్యవహరిస్తూ ఉండినట్లయితే వారిని తొలగించాలని ప్రభుత్వం ఉద్దేశించి యుండదు. వారు సహకార సంఘాలలో చేరి వ్యవహరించవచ్చు.

చర్చ తురితతీవ్రంగా జరుగుచుండడం చూచి ప్రధాని ప్రకాశంగారు యీ విధంగా చెప్పిరి. ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలు నియమించే స్కీములను అమలుపరచుటలో కొన్నిమార్పులు జరుగక తప్పదు. టోకు వ్యాపారస్థులను, పోటాదారులను కొంతకాలం వరకు తొలగించడం జరగును. ఈ మధ్యవర్తులు ప్రజలకు పెట్టిన కష్టాలను గమనించే సామాన్య ప్రజకు ఉపయోగకరమైన యీ పద్ధతిని ప్రభుత్వం తలపెట్టినది. ఈ మార్పును వారు ఒప్పుకోక తప్పదు. అన్ని విషయాలు పరిశీలించిచూస్తే యీ మధ్యవర్తులను తొలగించడం న్యాయమే. అందువల్ల ప్రజకు మేలే కలుగును.

సహకార సంఘాలు కూడా అమిత లాభాలు పడయుచున్నవి. కదా యని మజీద్ అడిగిన ప్రశ్నకు, ప్రధాని కాదన్నారు మరి అనేకమంది ప్రశ్నలు అడగవలెనని కోరారుగాని స్పీకరు అనుమతించక వేరే అజెండాను సాగించినారు

పంజాబు పరిస్థితి

(1-వ పేజి తరువాయి)

విచారణ జరుగుచుండగా హైకోర్టు భవనములమీద ముస్లిలీగు జెండాను ప్రతిష్ఠించిరి. అప్పుడు పోలీసువారు కన్నీటి వాయువును ప్రయోగించి జనాన్ని తరిమివేసిరి. పంజాబు రాష్ట్రంలో అమలుజరచబడిన ప్రజారక్షణ ఆర్డినెన్సును తిరస్కరిస్తూ లాహోరు నగరమంతటను చాలా ఉద్రేకింపులు జరుపబడెను. ఈ ఉద్రేకింపుల మూలాన్నియు మధ్యాహ్నమునకు హైకోర్టు ఆవరణలోనికి చేరెను. మాల్ వద్దరస్తాపై బండ్లు నడవకుండా ఈ జనసమూహము రహదారిని అడ్డగించెను.

ఈ ఆటంకములు కన్నీటికి ముందంజ వేయుచున్నవి అచటి ముస్లింవిద్యార్థులే. అందువల్ల విద్యాశాఖామంత్రియగు మియాన్ మమామ్మదు ఇబ్రహీంబక్కగారు విద్యార్థులను ముందలించుచు వారు సాగించుచున్న ఉద్యమముయొక్క ఫలితములను ఆలోచించి బాధ్యతలను బాగా గమనించవలసినదని చెప్పిరి ఇటువంటి చర్యలలో పాల్గొనవద్దని హెచ్చరించిరి. ఈ విద్యార్థులే లాహోరు హైకోర్టు భవనమీద నున్న బ్రిటిష్ జెండాను దించివేసిరి లాలెన్సుగ్రామాంయోరుటకు తగులెట్టిరి. ఆ విగ్రహమునకు చేతి మట్టిపూసి ఖరాబుచేసిరి. ఆ విగ్రహముయొక్క చేతులలో ముస్లింలీగు జెండాను ఉంచిరి.

ఇస్లామియా కాలేజీ ప్రిన్సిపాలుగారిని ప్రజారక్షణ ఆర్డినెన్సు ప్రకారము అరెస్టు చేసి నిర్బంధములో ఉంచుట ఆక్రమమని వాదించుచు లాహోరు హైకోర్టులో దాఖలుచేయబడిన పిటీషను ప్రధాన న్యాయమూర్తిచే విచారణచేయబడెను. సదరు ఆర్డినెన్సు చెల్లదగినదే యని ప్రధాన న్యాయమూర్తి చెప్పెను. సదరు ఆర్డినెన్సు ప్రకారంగా అతడు నిర్బంధంలో ఉంచబడవచ్చును అనే విషయమై ఇంకా తీర్పు చెప్పలేదు. కోర్టు ఆవరణలో జనుల గుంపులు ఎక్కువగుటవల్ల ప్రధాన న్యాయమూర్తిగారు విశ్రాంతి గైకొనెడి ప్రయత్నాలు కూడా కూర్చుండి విచారణచేసిరి. లాయర్లుకూడా వారి చిన్నబల్లచుట్టూ కూర్చుండిరి. వార్తాపత్రికల ప్రతినిధులు రెండు జేలమీద తివాసీపై కూర్చుండిరి.

కోర్టు ఆవరణలోని జనులపై ప్రయోగింపబడిన కన్నీటివాయువు ఆగడిలోనికి కూడా వచ్చింది.

హైకోర్టు భవనంమీద ముస్లిం విద్యార్థులు తగిలించిన ముస్లింలీగు జెండాను పోలీసువారుచూచి తీసికొనిరి. ఆ జెండా కర్రపద్ద పోలీసుపహరా యుంచబడెను.

హైకోర్టు భవనముల కెదురుగా లారెన్సు విగ్రహముకలదు. ఇదే పంజాబు రాష్ట్రానికి మొట్టమొదటి గవర్నరు.

సహకార సంఘాల స్థాపనము

మదరాసు, ఫిబ్రవరి 11: నిన్న మధ్యాహ్నం అసెంబ్లీ సభలో ఆహార వస్త్ర పంపకానికి ప్రభుత్వం సెలవొల్పుకున్న సహకార సంఘాలుగూర్చి ప్రశ్నల పరంపర సాగింది.

ఆహారశాఖ అడిషనల్ మంత్రి రాఘవ మీనన్‌గారు మెహిదీన్‌గారు అడిగిన ప్రశ్నకు బదులుచెబుతూ మలబారులో లేవను వస్తువుల పంపకమంతా గత నవంబరు 26 వ తేదీనుండి సహకార సంఘాలు జరుపుకున్నవనియు, వాటిలో 4 సంఘాలు ముస్లిములచే నిర్వహింపబడుతున్నవనియు చెప్పిరి.

ఒక తాలూకాలో యింకా 111 అంగళ్లను ఉత్పత్తిదారుల సహకార సంఘాలు తీసుకోవలసియున్నది. లేవను పాలును హరిజనులు నడుపుటానికి ముందుకొస్తే వారికి తగు ప్రోత్సాహం యివ్వటానికి ప్రభుత్వం అంగీకరించియుండగా నాగప్పగారికి మంత్రి తెలిపాడు.

మధ్యవర్తులైన వర్తకులు తమధర్మములను సరిగా నిర్వర్తించని కారణంచేత వారలను తొలగించవలసివచ్చిందని రాఘవ మీనన్‌గారు బౌన్‌గారిప్రశ్నకు బదులు చెప్పిరి.

సర్ బౌన్:-వర్తకులు తమబాధ్యతలను సరిగా నిర్వర్తించలేకనే భావన ప్రభుత్వంవారి మనః కల్పితమేకదా?

స:-ఆప్రశ్న సమాధానం యివ్వబడ్డది.

శ్రీ స్వామినాథన్:- అన్నిరంగాలలో మధ్యవర్తులను తొలగించడం ప్రభుత్వ విధానమా!

జ:—కాదు.

శ్రీ యస్. యస్. వరదాచారి:-తన్నుగా ప్రవర్తించే వారిపై చర్య తీసుకోడం మాని సగటున వర్తకు లందరినీ తొలగింపపూనడం న్యాయమా?

స:-కంట్రోలు నియమాలు అనుసరించి లైసెన్సులు పొందినవారే చాలామంది యిపుడు వ్యాపారం చేస్తున్నారు. కావున అట్టివారిని తొలగిస్తే వ్యాపారానికి భంగం వాటిల్లునని అనుకోవలసిన పని లేదు.

ఇస్మేల్:-ఈ మధ్యవర్తులు చాలా కాలమునుండి వ్యవహరిస్తూ సంఘానికి ప్రయోజన కరమైన సేవ చేయుచుండిరి కదా?

స:—వారు ఉపయోగకరమైన విధమున వ్యవహరిస్తూ ఉండినట్లయితే వారిని తొలగించాలని ప్రభుత్వం ఉద్దేశించి యుండదు. వారు సహకార సంఘాలలో చేరి వ్యవహరించవచ్చు.

చర్చ తురితతీవ్రంగా జరుగుచుండడం చూచి ప్రధాని ప్రకాశంగారు యీ విధంగా చెప్పిరి. ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలు నియమించే స్కీములను అమలుపరచుటలో కొన్నిమార్పులు జరుగక తప్పదు. టోకు వ్యాపారస్థులను, పోటాదారులను కొంతకాలం వరకు తొలగించడం జరుగును. ఈ మధ్యవర్తులు ప్రజలకు పెట్టిన కష్టాలను గమనించే సామాన్య ప్రజకు ఉపయోగకరమైన యీ పద్ధతిని ప్రభుత్వం తలపెట్టినది. ఈ మార్పును వారు ఒప్పుకోక తప్పదు. అన్ని విషయాలు పరిశీలించిచూస్తే యీ మధ్యవర్తులను తొలగించడం న్యాయమే. అందువల్ల ప్రజకు మేలే కలుగును.

సహకార సంఘాలు కూడా అమిత లాభాలు పడయుచున్నవి. కదా యని మజీద్ అడిగిన ప్రశ్నకు, ప్రధాని కాదన్నారు మరి అనేకమంది ప్రశ్నలు అడగవలెనని కోరారుగాని స్పీకరు అనుమతించక వేరే అజెండాను సాగించినారు

రాయబారసంఘాల సంప్రతింపులు

సంస్థానాధిపతుల ఏకగ్రీవ మోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: గడచిన రెండు రోజులలోనూ సంస్థానాల రాయబారసంఘం ప్రజాపరిషత్తు రాయబారసంఘంతో సమావేశమై జరిపిన చర్చలను సంప్రతింపులను పరిశీలించి సమీక్షించుటకు నరేంద్రమండలి ఛాన్సెలరు సంస్థానాల రాయబారసంఘముయొక్కయూ నరేంద్రమండలి స్థాయిసంఘముయొక్కయూ సంయుక్త సమావేశమొకటి జరిపారు. ఈ జాయింటు సమావేశమునకు సంస్థానాల రాయబారసంఘ సభ్యులైన శ్రీపాలు నవాబు, పాటియాలా, జామ్‌సాహెబ్‌లతో పాటు గ్వాలియర్, బికనీర్, బరోడా, మహారాజులున్నూ, ఇంకా అనేకమంది నరేంద్రులున్నూ హాజరైనారు.

బరోడా దివాను అయిన సర్ బి. ఎల్. మిత్తర్‌గారుకూడా సమావేశంలో పాల్గొన్నారు; మిత్తర్‌గారు జనవరి 29 వ తేదీన సంస్థానాధిపతులున్నూ వారి ప్రతినిధులున్నూ కావించిన తీర్మానాన్ని ఆమోదించారు.

సంస్థానాల రాయబార సంఘానికీ, ప్రజాపరిషత్తు రాయబారసంఘానికీ ఫిబ్రవరి 8, 9 వ తేదీలలో నడిచిన చర్చల వైనాన్ని స్థాయిసంఘ సభ్యులకు తెలియజేశారు. అనంతరం, ఈ క్రింది తీర్మానాలను గురించి చర్చజరిపి సభికులందరూ వీటిని ఏకగ్రీవంగా ఆమోదించారు:-

1. 1947, జనవరి 29 వ తేదీన సంస్థానాలు కావించిన తీర్మానాన్ని పురస్కరించుకొని ప్రజాపరిషత్తు రాయబార సంఘంతో సంస్థానాల రాయబార సంఘం జరిపిన చర్చలఫలితంగా ఉభయ సంఘములకున్నూ మూత్రప్రాయంగా కొన్ని విషయాలపై సమాధానం కుదిరింది; ఈ సమాధానాన్ని ప్రాతిపదికగా చేసుకొని సంస్థానాల రాయబార సంఘం నిన్నటి సమావేశంలో తీసుకున్న చర్యలు నరేంద్రమండలి స్థాయిసంఘము యొక్కయూ రాజ్యాంగ సలహా సంఘముయొక్కయూ సంయుక్త సమావేశమొకటి ఆమోదిస్తున్నది.

2. సంస్థానములయొక్క ప్రజాపరిషత్తుయొక్కయూ రాయబారసంఘాలసమావేశంలో నరేంద్రమండలియొక్క ఛాన్సలర్ కావించిన ప్రకటనను నరేంద్రమండలి స్థాయిసంఘమున్నూ, రాజ్యాంగ సలహా సంఘమున్నూ సంపూర్ణంగా అత్యాసిస్తున్నవని ఈ సమావేశం ప్రకటించగోరుతున్నది; ఛాన్సలర్ కావించిన ఈ ఉపన్యాసం ఇటీవల స్థాయిసంఘముయొక్కయూ రాజ్యాంగ సలహాసంఘముయొక్కయూ సంయుక్త సమావేశంలో పభికులందరూ కలిసి ఏకగ్రీవముగా వెల్లడించిన అభిప్రాయాలనే ప్రతిఫలింపజేసింది.

3. ఉభయ రాయబారసంఘములను ఫిబ్రవరి 9 వ తేదీన జరిగిన సమావేశంలో నరేంద్రమండలి ఛాన్సలర్, అతని సహచరులూ అతి చాకచక్యంగా నూ మెలకువతోనూ రాయబారాలు నడిపినందుకున్నూ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆరితోటివారున్నూ ఆత్యంతమూ సమంజసమైన సౌహార్దవైఖరి ప్రదర్శించినందుకున్నూ ఈ సమావేశం హర్షిస్తున్నది.

ఉత్తరప్రాంత భూస్వామి నియోజకస్థానం

పిఠాపురం యువరాజా ఎన్నిక

విశాఖపట్టణం, ఫిబ్రవరి 11: చెన్నరాష్ట్ర శాసనసభకు ఉత్తరప్రాంత భూస్వామి నియోజకస్థానంనుంచి పిఠాపురం యువరాజాగారు పోటీలేకుండా ఎన్నిక అయినట్లు ప్రకటితమైనది.

ఏవో కొన్ని సందర్భములలో తప్ప స్టర్లింగు చలామణి విషయమున కూడ పరిమితులను ఏర్పాటు చేయ ఖజానాసభ్యుని బిల్లు కోరుచున్నది. "ఇంతవరకు స్టర్లింగు ప్రాంతములందు నిర్నిబంధముగా పెచ్చించుటకు అనుమతి నివ్వవలసినదని రిజర్వుబ్యాంకుకు చెప్ప ప్రస్తుతము ప్రభుత్వ ఉద్దేశము. అయినప్పటికి పెద్ద మొత్తములను విచ్చలవిడిగా ఉపయోగించుటకు సాధ్యముకాని పరిస్థితి ఏర్పడ వచ్చు. ఎందువల్ల నంటే అది సాధ్యమగుట కాదు. అనునది మన వర్తక (విదేశ) లావాదేవీలలో ప్రతికూల అనుకూల పరిస్థితిమీద ఆధారపడి ఉంటుంది. ఆ విషయమును గుర్తించుట అవసరము." అని ఖజానాసభ్యుడు తెలిపెను. అందువల్ల పెద్ద ఎత్తు లావాదేవీల సందర్భములలో స్టర్లింగు కూడ బహుముఖముగా సులభముగా మార్చుటకు వీలు లేదు. ఈవిధమైన పరిమితులను ఏర్పరుచుటవల్ల స్టర్లింగు ప్రాంతములనుండి సాధారణదిగుమతులు తగ్గుటకు అవకాశమున్నది. పెద్ద యెత్తుయంత్రములు కావలెనను చున్న భారతద

శాస్త్రీయముగా తయారైన పాలు
ఇప్పుడే రిజిస్టర్ చేయించుకోండి.

ఆరోగ్యమైన పద్ధతిప్రకారం, పాల పొదుగుతో ఎ-బిటమిన్ కలిపి ప్రత్యేకం, తయారుచేసిన ఒకటోరకం పాలు గవర్నమెంటు ఫ్యాక్టరీవారు సరఫరా చేస్తారు.

ధర: { సీలువేసిన పైంటు సీసాలు—పైంటు 4 అణాలు, సీలువేసిన డబ్బాలో నుంచి కొనేదారుల పాత్రలో పోస్తే అణాకు 1¾ అణాలు.

ఈ పాలు మద్రాసు టి. యు. సి. యస్. లిమిటెడ్ వారి ఈ క్రింది బ్రాంచీలలో దొరకుతాయి:

1 చేపాక్	10 గోపాలపురం
2 నుంగంబాకం	11 ఆళ్వార్‌పేట
3. మైలాపూర్ I	12 త్యాగరాయనగరం I
4. మైలాపూర్ II	13 త్యాగరాయనగరం II
5. 108, బిగ్ స్ట్రీట్, ట్రిప్లికేన్.	14 త్యాగరాయనగరం III
6. అభిరామపురం	15 త్యాగరాయనగరం IV
7. రాయపేట I	16. తేనాంపేట I
8. రాయపేట II	17. మాధవపురం
9. లక్ష్మీపురం	18. సైదాపేట II బ్రాంచి.

రిజిస్టర్ చేయించుకున్నవారందరికీ ఈపై బ్రాంచీలలో, రోజూ, గారంటీగా పాలు అందజేయడంకోసం కూపను ఇస్తారు. ఈ కూపనులు ఊరికే ఇస్తారు. పాలు పుచ్చుకున్నాక సొమ్మివ్వాలి. సీలు సీసాలు తీసుకునేవారు, సీసా జాగ్రత్తగా తిరిగి అందించడానికి హామీగా స్వల్పంసొమ్ము ధరావతుగా చెల్లించాలి.

ఉదయం 6 గం॥ మొదలు 9 గం॥ వరకూ, సాయంకాలం 3 గం॥ మొదలు 5 గం॥ వరకూ అడయారులో గవర్నమెంటు గోదాములలో నున్న ఫాక్టరీ దగ్గర (చెంగల్పట్టు కలెక్టరు ఆఫీసు సమీపాన్నీ) పైనచెప్పిన ధరకు ఈ పాలు చిల్లరగా అమ్ముతారు.

ఫాక్టరీనుంచి పాలు తిన్నగా కొనేదారుడికి అందాలంటే, ఒకనెల సొమ్ముకి తక్కువకాకుండా ముందుగా చెల్లించాలి. ఉదయం 11 గం॥ మొదలు సాయంకాలం 5 గం॥ దాకా, ఫాక్టరీ ఆఫీసులో పాలకోసం చెల్లించిన ధరావతులు పుచ్చుకొని, రసీదు లిస్తారు.

మిగిలిన వివరాలు తెలుసుకోవాలంటే, పాత ఫాక్టరీ మేనేజరువారికి వ్రాయండి.

కొలంబోలో పేరుపొందిన పాలలాంటివే ఈ పాలుకూడా.

ఉదయం 8–30 గం॥ తరువాత, సాయంకాలం 6 గం॥ తరువాత చెల్లగా మిగిలిన పాలు, కూపనులు లేకుండాకూడా, టి. యు. సి. యస్. బ్రాంచిలలో అమ్ముతారు. దయచేసి ఒకసారి వాడండి.

డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లిసిటి
గవర్నమెంట్ ఆఫ్ మద్రాసువారి ప్రకటన.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.
మదరాసు.

అనుమతి పొందిన మూలధనము	...	రూ 1,00,00,000
జారీచేసి, చందావేయబడిన మూలధనము		రూ 71,10,900
చెల్లించిన మూలధనము ...	...	రూ 51,67,608
రిజర్వు నిధి ...	...	రూ 61,50,000
డిపాజిట్లు ...	...	రూ 17,38,00,000

బ్యాంకు హెడ్ ఆఫీసు బ్రాంచీలు 8 నుండి 6 నెలలవరకు రు 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు కిలువ వడ్డీ రేటు ప్రకారము అంగీకరించును.

3 నెలలు - సం॥ 2½%
4 & 5 నెలలు - సం॥ 2¾%
6 నెలలు - సం॥ 2¾%

1947 సెప్టెంబరు 30-వ తేదీ కిదివరకే డిపాజిట్టుకూడ నిలువయుండనీయబడును.

(బోర్డు వారి అనుమతి)
ఎస్. గోపాల అయ్యర్,
సెక్రటరీ.



"కమ్యూనిస్టుల అరాచకాన్ని ఆపుటకు ఉన్న శాసనాలు చాలలేదు"

ప్రజారక్షణ ఆర్డినెన్సుచర్చలో ప్రధాని ప్రకటన

ప్రతికూల తీర్మానానికి ఓటమి

మద్రాసు, ఫిబ్రవరి 11: ఆర్డినెన్సు రద్దుచేయాలని కోరుచు కమ్యూనిస్టు సభ్యుడు పి. వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించిన తీర్మానం ఆరురోజులు అసెంబ్లీలో చర్చింపబడినపిమ్మట నేడు అత్యధికసంఖ్యచే నిరాకరించబడెను.

ప్రధాని ప్రకాశంపంతులుగారు చర్చకు సమాధానమిచ్చుచూ ఇటులచెప్పిరి —ఈ తీర్మానముపై హేలంకమైన చర్చ జరిగినది. ప్రతిపక్ష సభ్యుల వాదాలుకు ఆయా జిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధులు సవిస్తరముగా వివరించియుండిరి. అంతకుమించి నేను చెప్పగలిగినదిలేదు. ఈబిల్లు వచ్చినప్పుడు పూర్తిచర్చ జరగవచ్చునను ఉద్దేశ్యముతో దీనిపై మొదట చర్చకు నేనిచ్చగింపలేదు. కాని పూర్తిభారమును నేనువిడనాడువాడనుకాను. నేను ఆర్డినెన్సును సమర్థించుచూ చెప్పినదానికి సభ్యుల ప్రవంగములందు అనేక నిదర్శనముల చూపించిరి. చర్చ రాజీలేని జరిపినందుకు సభ్యుల నభినందింపచున్నాను. కాని ప్రతిపక్ష నాయకు డీ తీర్మానమును బలపరచుట జాగ్రత్తగా ఆలోచించవలసియున్నది.

ఆజాన ప్రసంగములు ఎన్నియో ఘోరములు ముస్లింలకు జరిగినవని గంటలకొలది వినిపించినాడు. అవి తీర్మానమునకు సంబంధించినవి కావని నేను ఆక్షేపించియుండవచ్చును గాని, నేనట్టి అభ్యంతరము చెప్పలేదు. తూర్పుబెంగాలు, బీహారు, నౌఖాలీలో జరిగిన వాటితో మనరాష్ట్రమున జరిగిన సంఘటనలకు సామ్యమెక్కడ? మనకూ అన్ని వైపులనుంచి భయమునకు తగినంత కారణము కనిపించక పోలేదు. కాని కష్టు తెచ్చి కాచుకొనియుంటిమి. రాష్ట్రమునందు శాంతి, భద్రత, సౌహార్దభావము ఉభయ మతముల మధ్య ఉండలేదని నా తాత్పర్యము. మనస్పర్థలయమునకు కారణము. మనస్పర్థ సృష్టికి కారణము: అందుకల్ల నిర్మల మనస్కులై ఈ విషయముల పరిశీలించుటలేదు.

మన రాష్ట్రమున మత కలహములు పెరిగి మింగకపోవుట మన అదృష్టము. దానికి పైనున్న దేవతల ప్రేరణకాదు. ప్రజలబలము తత్ఫల నాయకత్వము ఉభయ మతములవారిని, ముఖ్యముగా ముస్లింలనూ అభినందించవలెను. రాజకీయముల ధ్యేయములు, సర్వసారము ప్రజాసేవ, మనకున్నది. ఈ విషయము ఒక్కటేకాదు. ఆ మిషమీద ఉన్నదని సర్వమతములూ అంగీకరించుచున్నవి. సర్వమతములు, సర్వ రాజకీయములు, సర్వశాస్త్రజ్ఞులు, బోధనిచ్చి "సర్వే జనాః సుఖినోభవంతు" అని మనుష్యుడికి కావలసింది ఐహికమున అది, సర్వమతబోధ, సర్వమత ధర్మమూ అదే తరచులూ, తరచులూ, యుగములు, యుగములూ గడిచు చున్నా ఈ సూత్రము శాశ్వతమైఉన్నది.

నేడో ఏ దేశపుదారి దానిది. ఏ పార్టీ దారి వారిది. ఏ గ్రూపుదారి వారిది, ఎవరి శ్రేయస్సువారిది. ఇంతకన్న దౌర్భాగ్యస్థితి మనకు ఏమికావలె? కారలమార్క్సు ఏ దేశమునకని తన సిద్ధాంతమును నిర్వచించినాడో ఆ దేశములోనే దానికి దిక్కులేదు. ఆ దేశముల అనుకరించు ఇతరదేశములలో అంతకన్నా లేదు. ఇక మనదేశమున పుట్టి పెరిగిన కమ్యూనిజం సంగతి తెలియడునివారెవరు. దానికి తుదతుదమునకొకరూపము దీనికి ఇది కారక మార్క్సు చెప్పినదానికి సంబంధమేలేదు. "బంధనలు వద్దు. నియమాలు వద్దు ఈ పృథ్విలో ఉన్న ప్రతిదాన్ని ధిక్కరించు."

పీరికి సూక్ష్మధారి బొంబాయిలో ఉన్నాడు. మాటిమాటికి సూచనలిస్తూ ఉంటాడు. కొంతవరకూ తిన్నగానే నడిచాడు. అక్కడనుంచీ ఇష్టమన్రీంచిండి. దేశమంతా సంచరించాడు. దౌర్జన్యంలేంజే మనమాట వినేవాళ్లు లేరనుకున్నాడు. అప్పటినుంచీ శాశ్వతమైన అరాచకానికి వాళ్లను పురికొల్పుతున్నాడు. అది యెట్టి దౌర్జన్యము? పనప్రాంతమైన దౌర్జన్యానికి వాళ్లు దీక్షదాల్చారు.

పిల్లకి రాతకర్రల్ల నాటటానికి క్రిమి నలకొర్తు ఉంది. అది ఉంది, ఇది ఉంది, ఉన్నశాసనాలు చాలలేదా ఆర్డినెన్సు ఎందుకు తెచ్చారన్నారు కొందరు. ఇంతకరుమంచేసాని అడ్డుపెట్టలేకపోయారా అన్నారు. అల్లా అనేవారు వాస్తవాన్ని తెలుసుకోవడంలేదు. అయితే ఒక్కటి నేను వారిని అడుగుతున్నాను. గత పదిమాసాలుగా వాళ్ల అరాచకాన్ని అడ్డటానికి మేము చెయ్యనిపని ఏమి? ఉపయోగించని శాసనమేది అని అడుగుతున్నాను. వాళ్ల హత్యలకు, లూటీలకు, అరాచకానికి ఉన్న శాసనాలు చాలలేదు. మేము అధికట్టలేకపోయాము. 144 సెక్షన్లు ఉపయోగించాము. అరెస్టులు చేశాము. విచారణలు చేయించాము. శిక్షలు పడినయి. ఈ రాష్ట్రములోని పోలీసులు సతుకులు. వీళ్లను రాచమార్గాన శాస్త్రోక్తంగా పట్టుకుంటే దొరికేవాళ్లు కారు. నేను లాయరున్నా, క్లీడర్నీ, పైకోర్టులో ఉన్నవాణ్ణి, 'లా' యొక్క అద్యంతాలు చూసినవాణ్ణి. ఈ శాసనాలు వాళ్ల మీద పొరలేదు. వాళ్ల అంతు చిక్కలేదు. లాపేరు. పరిపాలనపేరు. ఏ పద్ధతులైతే ప్రయోజనం కావో అవి మార్పుతుని పోలీసులు వెంటనే హితవిస్తూ ఉంటారు. వీళ్లను పట్టుకోవటానికి హద్దులోకి తేవటానికి ఈ ప్రభుత్వం అలలంబించిన ప్రక్రియలేదు. మనవ్యవహారంలో ఉన్నదంతా చేశాము. శాస్త్రమంతా వినియోగించాము. సమయంవస్తే సాధ్యాధారాలన్నీ బయటపుచేస్తాము.

పత్రిక లేమి వ్రాస్తున్నాయో తెలుసునా? భెజవాడలోని ఒక తెలుగుపత్రిక, కాలికట్టులోని మళయాళపత్రిక, మద్రాసులోని ఆరవపత్రిక, వ్రాయని అసభ్యమంటూలేదు. వాళ్లు పురికొల్పే అరాచకం మాకు తెలియదు. కొంపల్లో ప్రజలను ఆక్రమించి ఎల్లా పాడిపిండి మీరు విన్నారు. ఈ ఘోరాలు జరగుతూంటే ఏప్రభుత్వమూ నడవలేదు. ఆర్డినెన్సును ఎన్నడో అమలుచెయ్యవలసిందన్న అపరాధాన్ని నేను అంగీకరిస్తాను. మేము చిరశాలంగా వారిడుమ్మృత్యాలను సైరించాము. నాపెదతో ఇన్నిపుర్రల మాలగుచ్చి అ పత్రికల్లో చూపించారు. ఆర్డినెన్సు అవసరంలేకుండా చూశాము. గత్యంతరము లేనప్పుడు దాన్ని అవలంబించాము. ఈ పేపర్లు వ్రాసిందీ పూర్ణస్వాతంత్ర్యం కావాలనా? ఈ దేశంలో ఇప్పుడు జరిగే కలహాలు స్వరాజ్యాంతోషమా? ఎవరో కొందరు ఉద్యోగాలకోసం, కొందరు స్వార్థపరులకోసం. ఈ కలహానికి ఉద్యోగాలు కావాలని అనులాటికి ఉద్యోగాలు కావాలని. ఇక ఈ అగచాట్లకు పడితే స్వరాజ్యమెక్కడ? మనం ఎక్కడికి పోతున్నాం? మనమంతా చదువుకున్నవాళ్లమని చెప్పుకుంటాము? ఏవో కొద్ది ఉద్యోగాలకోసం, ఏవో కొద్దిగ్రేడ్ కాన్సెలర్లకోసం కలహించుకుంటాం. మన మతకలహాలు, కులకలహాలు రహస్యమిది.

ఈ రాష్ట్రాన్ని తీసుకోండి. మతరాష్ట్రాన్నన్నా ఎత్తుకోండి. ఈ పుర్యోగాలకోసం ఎంత అమూల్యమైన కాలాన్ని వృథాచేస్తున్నాము? మీరు ఏ రాష్ట్రంలోకాని ఒక శాసనసభ పార్టీలో నాలుగు గ్రూపులూ, 5 గ్రూపులూ, 6 గ్రూపులూ, 7 గ్రూపులూ ఉండటం కన్నారా? విన్నారా? ప్రజలపరిపోషం వచ్చారు. దాన్ని మరిచిపోయారు.

ఇక కమ్యూనిస్టులు కాంగ్రెసులో ఉండి సమయం చూచి కాంగ్రెసుమీదనే ధ్వజమెత్తారు. జెయిళ్లలో నాయకులు ఉండగా తమపార్టీ పేట్లు భూమిలోకంటా పాతించచూశారు. కమ్యూనిస్టులకు పట్టు పగ్గాలులేకపోయినయి. కాంగ్రెసువేసిక సత్యాహింసలకే ఆకర్షమైనందున దాన్ని త్రోసివేసి కమ్యూనిస్టులు బహిరంగవిప్లవాన్ని బోధిస్తున్నారు. ఈ సాలు కర్రల్లో పంట ఎవడిచేతుల్లో పడుతుందో వాడే రాజకీయపోరాటంలో జయించినవాడౌతాడు" అని ఈ పార్టీ కార్యదర్శి సర్క్యులరు పంపించాడు. ఇవాళ నేను అల్లా చెప్పలేదని అంటున్నాడు. ఇదే సారస్వతం వీరు దేశంలో పంచిపెట్టవలసింది? ఈ విధంగానా ప్రజలను వీరు ఉద్ధరించేది? ఈ కమ్యూనిస్టు ఉపద్రవం దేశాన్ని ఎల్లా అవస్థాంతో నేను చెబుతున్నాను.

"మీరు వారిని అసంతృప్తుల చేశారు. వీరిని అసంతృప్తుల చేశారు. ప్రజలకు విశ్వాసంపోయింది. అన్ని మూలలా శత్రువులను తెచ్చిపెట్టుకున్నారు. ఎల్లా నెగ్గుతారు" అంటున్నారు. కొద్ది ఓట్లు ఎల్లాయినా సంపాయించుకోవటానికి అమ్ముడు పోవడం నాకిష్టం లేదు. (వినండి, వినండి) నేను ఆమరణం మనిషిగా నేనింకా బలంగా, యవ్వనంలో ఉన్నాను (హర్షం.) ఎవడు సవాలు చేసినా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. నేను తప్పుదారిలో ఉంటే నేను తప్పుకోవడానికి ఉంటుంది. మీరు తప్పుదారిలోఉంటే మీరు తప్పుకోవాలి. నేను 'లైటు' చేస్తూంటే నేను నిలుస్తాను. మీరు లైటేతే మీరు నిలుస్తారు. ఎవరు తప్పయితే వారు దారికిరావలసిందే. ఇతోపియ పక్షనాయకుడు ఏమి చెప్పినా ఆయన హృదయము ఎటు మొగ్గుతోందో నాకు తెలుసు. ముస్లింపక్షనాయకుని హృదయం ఎటుఉన్నదో నాకు తెలుసు. ఒక సిద్ధాంతంకొరకు పోరాటం అంటే నేను అర్థంచేసుకోగలను. మా పార్టీలోనే నన్ను కొందరు విమర్శిస్తున్నారన్నారు. అవును అమిత్రులు తప్పుదారిలో ఉన్నారు. ఇంకా వాళ్లకు బుద్ధిచెప్పగలనన్నే ధైర్యం నాకు ఉంది. ఈ స్వల్పాలనుజాటి ఉత్తమ పథానికి రావాలని తొడి సభ్యులకు మనవిచేస్తున్నాను. నేనిల్లాంటి స్వల్పాలను లక్ష్యం చెయ్యను. వాళ్లకి న్యాయమైతే నేను లొంగాలని. నాది న్యాయమైతే వాళ్లు లొంగాలి. (హర్షం.)

కమ్యూనిస్టులు నువ్వు తప్పుచేస్తున్నావంటున్నారు. మనవుల హక్కుల్ని కాలికింద రాస్తున్నావంటున్నారు. అది మీరు బుజువుచేస్తే మేము ఈ స్థానాలు ఖాళీచేసి వెళ్లిపోతాం (హర్షం) మీరు వచ్చి కూర్చుందురు కాని. మేము చేసేదిమటుకు న్యాయమూ, ధర్మమూ అని బుజువు చేస్తాం. తంజావూరునుంచి వచ్చిన పేదరత్నంపిళ్లై, ఇతరశాసనసభ్యులు మాచర్యన్యాయసమ్మతమూ, యుక్తమూ అంటున్నారు:

నేలంలో ఏమి జరిగింది. హిందువులూ ముస్లిం లూ కొట్టుకున్నారు. మల్లీవాళ్లే తయారయింది రాజీకేసుకున్నారు. పరిహారంగూడా నిర్ణయించుకున్నారు. పరిహారం ఇమ్మంటే నౌఖాళీ జానికి పరిహారం ఏమిటి? నేను కోరేది ఇంకోరిక్రమేమంటే కుండా సర్దుకోవడం. అంతకన్న నాకు కావలసిందేమి? నేను ప్రధాని అయినదగ్గరనుంచి ఎక్కువ ప్రమాద ప్రదేశాలకే వెళ్లాను. వెళ్లని ప్రదేశాలని విశేషకలు నేను గదిలో కూర్చున్నాగా దగ్గిరకే వస్తున్నాయి. దేశంలో ఏ మూల ఏంజరుగుతోందో నాకు తెలుసు. స్వరాజ్యం వస్తోందంటున్నాము. మన కాళ్లమీద మనం నిలబడాలి గాని ఎంతకాలం పోలీసు బలంమీద, మిలిటరీ సహాయం మీద నిలబడగలం? శాంతి నిలబెట్టుకోలేని ప్రజకు స్వేచ్ఛ ఏమి? స్వాతంత్ర్యం ఏమి? మన ఇల్లిల్లూ మనం శిక్షణ నేలకొల్పుకోవాలి. పొరుగువాణి కక్షిం చాలి. వానియింటాడిలో ఏమి జరిగింది? నౌఖాలీ, బీహారులలో ఏమి జరిగింది? వాటికి ఏమి పరిహారం? ఏమి చూపు అక్కడ వర్తిస్తుంది? శాంతి భద్రతలను ఇక్కడ కూర్చున్న మంత్రులూ, పోలీసులూ ఎంతకాలం కాపాడుతారు? మంత్రులు ఇవాళ ఉంటారు. రేపు ఆటబొమ్మలూ ఎగిరిపోతారు. ప్రజలూ కూడా ఉంటారు. ఒకరు:- త్రికలంగూడా, శ్రీ ప్రకాశం:-పత్రికలా! ఎవరికలు కపాలాలల నాగళాన్నిదున్నుకున్నయ్. ఉద్రేకం ఎంతవస్తేనా చేయిస్తుంది అయితే నా రాష్ట్రంలోపల నిబ్బరానికి, ప్రజను, ప్రభుత్వంనూ, ముఖ్యంగా ముస్లింలను అభినందిస్తున్నాము. వారు ప్రభుత్వంతోచేసిన సహకారానికి మెచ్చుకుంటున్నాము. కమ్యూనిస్టులు సవాలేమి? "మీరంతాకలిసి యుద్ధపుకి దయచెయ్యండి" అని. ఇది ప్రభుత్వ భూమి అని లేదు. అది పయిపాటుభూమి అనిలేదు. 'ఆక్రమించండి' అని వారి ఆజ్ఞ. ఇల్లాంటి అరాచకులనుండి పోలీసులూ, మిలిటరీ ప్రజలను ఎంతకాలం రక్షించగలరు? పంటలు తగలబెట్టేవారికి ప్రజలు పూనుకొని అడ్డుకోవాలి. ఇది మీ రాష్ట్రంలోనే కాదు మా రాష్ట్రంలోనూ ఇల్లాగే ఉన్నది." అని ఇతర ప్రధానులన్నారు.

ఈ అరాచకుల నణచటానికి పైవారిని సమర్థించాలా అని కొందరన్నారు. నేను పైవారితో ఎన్నిసార్లు మాట్లాడానో ఎవరు చూశారు? వారి కేమైనా తెల్సా తస్కులు నేను చెయ్యను అని అనటంలేదు. కొందరు అనుకొని ఊహించే తస్కులు మటుకు నేను చెయ్యను. నేను పూర్తి సలహా తీసుకుంటూనే ఉన్నాను. సభ్యులు ఇక్కడా, పార్టీలోనూ తెలిపిన విమర్శలు శ్రద్ధగా వింటిస్తాను. కొందరు "ఇంగో ప్రధానిశాళ్లు తెలుస్తున్నయి చేతులు చెమరుతున్నయి" అని వెటకరించారు. ఈ వెటకరింపులకు భయపడేటంతటి పిరికివాణ్ణి, దోపిడ్డు, రక్తపాత జరుగుతున్నవి అంతా అంగీకరించాను. అవాంతరాలు పట్టుకుపోతున్నాయి అని అంగీకరించారు. నుస్థిరం నెలకొన్న ప్రభుత్వాని కిది ఒక సవాలు. లక్షలాది ప్రజల హక్కుల రక్షణకు కొద్దిమంది హక్కుల భంగపరచినా ఫలితంలేదు. ఈ రాష్ట్రాన్ని భయానకరాజ్యాన్ని మార్చుకుంటున్న వారి సవాలును తీసుకొని వారి ఆటలు సాగకుండా చేస్తాం. ఈ అస్థిర పరిస్థితి సాగనివ్వం' అంటూల్ల కమ్యూనిస్టు సభ్యుని తీర్మానాన్ని త్రోసివెయ్యాలని కోరుతున్నాను. (హర్షధ్వనులు)

పి. వెంకటేశ్వర్లుగారు

కమ్యూనిస్టు సభ్యుడు చర్చకు బదులు చెపుతూ తమ పార్టీవారు అస్థి పాడు చేయాలని తమ ఉద్దేశంగా పెట్టకోలేదని. ప్రధాని సూచించిన అరాచకాలన్నీ వ్యవసాయ కార్మికుల ఆర్థికపరిస్థితులు బాగుపరిచే చేసిన తిరుగుబాట్లు కావు, ఇతరుల కన్నీళ్లతనులు కావు. వారి స్థితి బాగు చేయుట దానికి విరుగుడుగానే ఆర్డినెన్సు కారు. ఆరవదేశంలో కయితుల స్థితి అంత దేశంలోకన్న అధ్వాన్నంగా నుంది. వారు తమ పొలాలనుండి తరిమివేయబడుతున్నారు. ప్రభుత్వంవారు నియమించిన పరిపక్వకర్తల గర్వయాన్ని కమ్యూనిస్టులు కార్మికులు అంగీకరించిరిగాని మిరాసిదారులే అంగీకరించలేదు. కమ్యూనిస్టుల గూర్చి అబద్ధాలు పదేపదే చెప్పి ప్రధాని ఆర్డినెన్సును సమర్థింపజూస్తున్నారు. అని వెంకటేశ్వర్లుగారు రసీదుకి ఒక సభ్యుడు "అబద్ధాలు" అన్న పదం అభ్యంతరం కాదా యని అడిగిరి.

స్పీకరు: వెంకటేశ్వర్లుగారు "అబద్ధాలు" అనే పదం ఉపయోగిస్తే ఉపసంహరించుకోవాలి.

వెంకటేశ్వర్లుగారు ఆ పదం ఉపసంహరించుకొని యింకా యిటు నడిచి:—

"క్రిమినలులా సరణ చట్టం యిప్పుడిది చట్టాలల్లో యిప్పటికే అవస్థ పడుతున్నాం అని కూడ అవసరంలేదు. అని కూడ ప్రజల హక్కులను అణచేశేవే. ఆర్డినెన్సు లాంటివే కనుక యీ చట్టాలలో ఎంచుకోదగ్గ దేమిలేదు. మేము ప్రజా హక్కులను నిరోధించాడానికి పోరుతున్నాం. దొంగబజారు వర్తకులను మేము పట్టియిస్తేనా ప్రభుత్వంవారు న్యాయం చేయలేదు. అభ్యుదయ రచయితలు ఉద్యమం మా జిల్లా చేస్తే స్టీటులు నిరోధించుచున్నారు; సభ్యులు గవర్నమెంటులో జ్ఞాపకి రజమన్నగారు కూడా ఒకరు వీళ్ళు కమ్యూనిస్టులు శత్రువులు? కమ్యూనిస్టులు రాయిసాయిక యిబ్బందులు తొలగించుటకు బ్రతుకుదేవ ఉద్యమాలు కమ్యూనిస్టు ఉద్యమాలుగ నెచి అణచివేయకండి. కాంగ్రెసు సంఘాలు పెద్దకి రయితుల ఆందోళన లేవదీసిరి. ప్రధానియు, కాంగ్రెసు అధికారులు ఏమి బాధ్యతం చూపలేదు ఎంతో ఓర్పుతో సహించి తరువాత యీ ఆర్డినెన్సు చేసినని ప్రధాని చెప్పినమాట సరికాదు."

అప్పటికి 5 గం. అయినందుకి సభ ముగిసెను. మరునాడు 40 నిమిషాలు మాట్లాడుటకు పి. వెంకటేశ్వర్లుగారికి అధ్యక్షుల అనుమతినిస్తూనిరి.

శ్రీ వెంకటేశ్వరులు

శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు తన ప్రసంగాన్ని సాగిస్తూ యిట్లు చెప్పి:—

మా కమ్యూనిస్టు పార్టీవారు దౌర్జన్య విధానంపై ఎన్నటికీ ఆధారపడలేదు. మేము అహింసాపద్ధతినే అవలంబిస్తున్నాం. ప్రధానిగారు చేసున్న ఆరోపణలు వారు సరిగా పరిశీలిస్తే అవి నిరాధారమని తేలగలదు. కమ్యూనిస్టులు దౌర్జన్యానికి గడంకట్టి పైన దౌర్జన్యం జరుగుచున్నదని నేను చెప్పదలచుకొన్నాను. అక్కడక్కడ కొన్ని దౌర్జన్యసంఘటనలు జరిగియుండవచ్చును కాని దానికి కార్యాత్మక కమ్యూనిస్టులు తలపై మోపడం భావ్యంకాదు. ప్రతిసంఘటనను సవిమర్శగా పరిశీలించి వాటికి నిజమైన కారణాలేమో ప్రభుత్వం తెలుసుకోవలెనని ఈక పోలీసులు విన్నవలసి కార్యకర్తలు తలపడరాదు కాంగ్రెసు పార్టీవారు కమ్యూనిస్టుపార్టీ మీద నిరాధారములైన ఆరోపణలుచేసి వారు దౌర్జన్యానికి కనుతున్నట్లు ప్రచారం సాగిస్తున్న సంగతి నేను ఖండిస్తున్నాను. ఈ విషయం లన్నిటిని నిష్పక్షపాతముగా పరిశీలించి నిజస్థితిని ఎత్తగలవని నమ్మి మిమ్ములందరినీ విన్నవిస్తున్నాను. కమ్యూనిస్టులు యిలీగల్ పార్టీగ సభలు జరుపకుండా నిషేధిస్తున్నారనే ఆరోపణ పూర్తిగా నిజం కాదు.

ఆ తరువాత కాంగ్రెస్ వారు చేస్తున్నారు. మనస్సులు కమ్యూనిస్టు పక్షమైనవారని ఒక సభ్యుడు తెలిపినాడు ప్రజా స్వాతంత్ర్యమునకు గాను ప్రతికూల పార్టీలు ఏకం కావడం వర్ణింపదగినదే అనవలెను. అయితే బ్రిటిషు పీఠాధిపత్యమును ప్రతిఘటించడమే అన్ని పార్టీలు ఉమ్మడిగా వర్ణించి ఉమ్మడిగా వ్యవహరించవలెను.

కమ్యూనిస్టులు లేకుండా చేయాలంటే ఆంధ్రలో 2½ లక్షల మందిని అరెస్టు చేయాలి, ఒక్క కా. నారాయణరావుని అరెస్టుచేసిన చాలదు. వారిపై నేరాలేమి చెప్పాలి. ఛార్జిషీటులో సమ్మెలు కట్టించేరని, మంత్రులను విమర్శించేరని చెప్పేరు. అవి తప్పా? అట్లా అనుకుంటే అంతా తప్పుచేసినపాపే అగుదురు. సిద్ధాంతిక విచారణచేస్తే యీ దౌర్జన్యగోరం ఉనాపు కాదు పెదపాడులో రాజారావు హనుమంతరావు జమీందారుతో పోట్లాడుచున్నారే జమీందారు మనుష్యులు అతన్ని చంపేశారు. పోలీసులు వారి నేమిచేయక కమ్యూనిస్టులపైనే పట్టుకున్నారు

ఆంధ్రపత్రిక, జ్యోతి పత్రికలు కమ్యూనిస్టు పక్షంవారి సర్క్యులరు ప్రకటించినవి. అది రహస్యపత్రికలని అన్నారు. అలాంటిదేమీ లేదు కమ్యూనిస్టులపై అపవాదులు ప్రచారం చేయడానికి కడి ఎవరో కల్పించియుంటారు. అని ఆధారం చేసుకొని ప్రభుత్వంవారు చర్యతీసుకోరాదు. మేయి అర్డినెన్సు యిలా, ప్రజోద్యమాలను అణచలేవు. కనుక, అర్డినెన్సు ఉపసంహరించుకోవలెను. బ్రిటిషువారు నియమించిన కోర్టులు కాక, ప్రత్యేక కోర్టులలో విచారించిన కమ్యూనిస్టులకు న్యాయం చేకూరును. కనుక యీ తీర్మానం అంగీకరింప కోరెదను.

టి ప్రకాశంగారు పలుమారు చెప్తూ, తీర్మాన ప్రతిపాదకులు దౌర్జన్యం జరగలేదన్నారు తీరిగి దౌర్జన్య జరుగుతూనే ఉందన్నారు. కమ్యూనిస్టులగూర్చి ఎవరి నడిగినా ఒకలాగే చెబుతారు కేరళ అభిప్రాయం ఉండనది. తీర్మానం ఓటున పడ పెట్టగా నిరాకరించబడెను.

మద్రాసు అసెంబ్లీ

మద్రాసు అసెంబ్లీ ఫిబ్రవరి 10 వ తేదీ దాకా జి. పి. బడ్జెటు రోజులు వాయిదా వేయబడినవి. ప్రతిపక్షనాయకునితోనూ సంప్రదించి స్పీకరు నిర్ణయించారు.

బియ్యపువుహల్లర్లు
పిండి మిషనులు
శీకాయ మిషనులు
రోటరి నూనెగానుగలు, పంపులు
చెరుకుగానుగలు, జెట్టులు
ఎలెక్ట్రిక్ మోటార్లు, పంపులు
వాటికి సరంజామా
సామానులకు మాకువ్రాయండి
నీలన్ వెషినరీ మార్టు,
2/11, ఎర్రబాలు శెట్టి వీధి,
జి. టి., మదరాసు.



కంట్రోలుదరలకు పొటిన్ కలాలు

అరిగిపోని పాళీలుగల సరికొత్త డిజైనులో రంగు రంగుల కలాలు. యు. యస్. ఏ. తయారు. తృప్తికి హామీ. గోల్డుప్లేటెడ్ పాళీతో వెల రు 5-8-0; సుపీరియర్ రు 6-8-0; సుందిరి రు 7-12-0; 14 క్యా. పాలిడ్ గోల్డుపాళీ రు 8-0-0; మీడియం రు 10-0-0; సుందిరి రు 13-8-0; ఎక్స్ట్రా గోల్డుప్లేటెడ్ పాళీ రు 0-8-0; మేలురకం రు 1-4-0; 14 క్యా. గోల్డు రు 6-0-0; పోస్టేజి 0-12-0. ఒకేసారి రు 100 అంతకుపై ఆర్డర్లకు 12½% కమిషను. ఆంగ్లములో వ్రాయుడు.

YOUNG INDIA WATCH CO., P. B. 6744 (A. P.) Calcutta.

దంతములు పరిశుభ్రముగా
వుంచుటకు ఆధునిక దంతవైద్యులు రెండువిషయాలను సిఫారసుచేయుదురు

1. ప్రతి ఎల్లప్పుడు చిన్నపిల్లదగ్గరనుండి పంటి కొనలవైపు పంటిపుడుగుతో కలుపుకొని తోమవలెను. [illegible]

2. [illegible]

"వీం" టూత్ పేస్టు
కలకత్తా కెమికల్
Neem TOOTH-PASTE

COPYRIGHT, CALCUTTA CHEMICAL J.H.1

...డ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో గుడగుడమనుబాధ, ...ాల, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచే ...డ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు ...చక ఆందోళనపడుదురు. కాని ఆందో...న కవసర మేమి? డాక్టర్లు చెప్పునట్లుగా ...డ్డలకు కలిగేసాధారణపు జబ్బులన్నింటికి వ్యామశమైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీ...యాను Phillips' Milk of Magnesia ...దుడు. అది బిడ్డకడుపులో పేరుకొని కలి...చుచున్న బాధపోగొట్టి ఆమ్లము (Acid) ...మపరచి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా ...బాధ నంతటిని వెంటనే తొలగించును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డ ...క్క పేగులను మెల్లగా కదిపి పరిశు...భ్రపరచునములతో కడుపును శుభ్రపరిచి నూతన...మైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈసారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చిన ...ప్పటిలేక రెండు టీస్పూనుల ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే బాధ అంతాపోయి బిడ్డ యెట్లు హాయిగా ఆడు...కొనుచుండునో చూడుము.

అన్నిమందు దుకాణములలోను, కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సు సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia దొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేక విధములుగా ఉపయోగపడును. ప్రతి సీసా...లోను పూర్తివివరములు పంపబడును. నేడే ఒకసీసాను కొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32-V

కుష్ఠు ★ బొల్లి

వగైరా మొండివ్యధలు, నెగ, నవాయి వ్యాధులకు న్యారంటీ చికిత్స: క్యాంటలాజీ ఔషధం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డ్) గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా.

శ్రీశైలక్షేత్రం

మహాశివరాత్రి ఉత్సవం

19-2-1947

శ్రీశైల దేవస్థానపరివారి ప్రోత్సాహమున కర్నూలు జిల్లాబోర్డువారు నిటివదతికి గాను కాంటరీ యేర్పాట్లకుగాను 28,000 వేల రూపాయలను కాంక్షను ఇచ్చినారు. అట్టి యేర్పాట్లు దేవస్థానములోను మార్గమధ్యమున ముఖ్య మజిలీలలోను చేయబడును.

శ్రీశైలమందును పెద్ద చెరువుండును నీటివసతి బాగుగనున్నది.

శ్రీశైలమందును మార్గమధ్యమున ముఖ్య మజిలీలలోను మాంసాలు మంచుము వాకు ఆహార పదార్థముల నమ్ముటకు దుకాణములు నిర్మించెదరు.

యాత్రికులకు కావలసిన పాకలు వేయబడును. కర్నూలు నుండి ఆత్మకూరు, నంద్యాలనుండి ఆత్మకూరుకు బస్సు యేర్పాట్లు యెక్కువగ చేయబడును.

ఆత్మకూరునుండి పెద్దచెరువుకు ఎడ్లబండ్లు మాత్రముండును. మోటారుకార్లుండవు.

పాలుట్ల విశ్వనాథరావు,
శ్రీశైలపరిపాలన సంఘాధ్యక్షుడు, కర్నూలు.



ధ్వాంతు చింపలేదని చూడుడు.

SONGSTER
GRAMOPHONE NEEDLES

కంగ్రెస్ బరలు:

స్టీరిడిల్సు	200 లెట్లు	రు 1/4
స్టాండర్డుకవ	100 లెట్లు	రు 1/-
హెవీడిటీకవ	100 లెట్లు	రు 2/-

ఇండియాలో సోల్యేజంట్లు:
స్కాట్ అండ్ పిక్‌స్టాక్ లిమిటెడ్., 11, బ్రిటిష్ ఇండియా స్ట్రీట్, కలకత్తా.

J. STEAD & CO. LTD. SHEFFIELD. Eng.

ఉన్మాదమునకు
డాక్టరు బి.యు.ఎ. రావు ఎం. ఎస్‌సి గారి
ఆయుర్వేదము
S.C. ROY & CO.
Manufacturing Chemists
1000, Cornwallis Street, Calcutta.

మద్రాసు నగరంలో నివసించేవారికి మాత్రం

చక్కెర

రేషను పరిమాణంలో

మార్పు

రాజధానిలో యితరప్రాంతాలకు యెక్కువ సప్లయి చేయుటకు మద్రాసు పట్టణవాసులు తక్కువ పంచదారను వాడుకొనుటకు; న్యాయమైన పంపకము జరుపుటకు యీ మార్పులు చేయబడినవి.

1 గ్రూపు
నెలకు 30 రూ. గాని అంతకు తక్కువగాని ఆదాయముగలవారు, 2 సంవత్సరములు పైబడ్డ వయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు 3/4 పౌ.

2-వ గ్రూపు
నెలకు 60 రూ. మించక 30 రూ. తక్కువగాని ఆదాయము కలవారు రెండు సంవత్సరములు పైబడ్డ వయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు 1 పౌ.

3-వ గ్రూపు
నెలకు 50 రూ. మించి 100 రూ. లకు పైబడని ఆదాయము కలవారికి రెండు సంవత్సరములు పైబడ్డ వయస్సుగలవారికి నెలకు నెలకొక 1/2 పౌ.

4-వ గ్రూపు
ఆదాయము 100, 200 రూ. మధ్యనున్నవారికి రెండు సంవత్సరాలు పైబడ్డ వయస్సుగలవారికి ఒక్కొక్కరికి నెలకు 3/4 పౌ.

5-వ గ్రూపు
ఆదాయము రూ. 200, 500 మధ్యనున్నవారికి రెండు సంవత్సరాలు పైబడ్డవారికి నెలకునలభై 2/3 పౌ.

6, 7 గ్రూపులు
500 రూ. ఆదాయము మించినవారికి రెండు సంవత్సరములు పైబడ్డవారికి నెలకు నలభై 1 పౌ.

ఏ కుటుంబమైనాసరే, అది ఏ గ్రూపుకు చెందినదైనాసరే, కుటుంబంలోఉన్న వ్యక్తుల సంఖ్యతో నిమిత్తం లేకుండా నెలకు 8 పౌ. చక్కెర గరిష్టప్రమాణంగా యివ్వబడుతుంది.

రాజధానిలోని ప్రతివారును ఇప్పుడున్నంతమాత్రం పంచదారను న్యాయసమ్మతంగా పంచుకొనవలెను.

మద్రాసు ప్రభుత్వ ప్రచురణ శాఖా డైరక్టరుచే ప్రకటింపబడినది.

M & S-X-2476

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras

బ్రిటనులో అంధకార బంధురం

విద్యుచ్ఛక్తి తగ్గింపుఫలితం

లండన్, ఫిబ్రవరి 10: బొగ్గు సప్లయి తగ్గిపోయిన కారణంగా బ్రిటనులో విద్యుచ్ఛక్తి తగ్గించివేశారు. దక్షిణ కోస్తాలోని బ్రైటన్ మొదలు స్కాటిష్ తీరంలోని కార్లయిల్ నగరంవరకూ విస్తరించి వున్న విశాలభూభాగంలో పెద్దపెద్దపరిశ్రమలు మూలబడినవి. విద్యుద్దీపాలు లేని బ్రిటనుకు విక్టోరియారాణి వాయువాంశాటి పరిస్థితి ఏర్పడింది. దుకాణాలలో, రెస్టరెంట్లలో, ఇళ్లలో విద్యుద్దీపాల బదులు కొవ్వుపత్తి దీపాలను, నూనె దీపాలను ఉపయోగిస్తున్నారు. అతి పొదుపుగా వాడి బొగ్గును, విద్యుచ్ఛక్తిని కొంతవరకు నిల్వచేయడానికిగాను బ్రిటిషు ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయించవలసి వచ్చింది. విద్యుచ్ఛక్తి వుంటేనేగాని పరిశ్రమలు నడపవు; పరిశ్రమలు ఆగిపోయిన కారణాన లక్షలాది ప్రజలకు పనిలేకుండా పోయింది.

విద్యుచ్ఛక్తిలేక అంధకారంలో పడిపోయిన బ్రిటనుయుద్ధ సమయంలో 'బ్లాక్‌అవుట్' రోజులను జ్ఞాపకం కన్నుకున్నవని ఒకవిలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిషు మంత్రివర్గసభ్యులే గుడ్డిదీపాల వెలుతురులో కూచుని ప్రభుత్వ స్థావరాలను చూచుకోవలసి వచ్చింది. 10 జౌనింగు వీధిలో (ప్రధాని నివాసం) కొవ్వుపత్తులు వెలిగించుకొని ఉద్యోగులు పనిచేశారు. బ్రిటనుకు ఈ మహాంధకారం దుస్థితి ప్రాప్తించిన ఒక గంటసేపటికిగాని కొవ్వుపత్తుల ఎమర్జెన్సీ స్టాకు కావలసినవారికి లభ్యంకాలేదు. బాటరీలోని పెద్దకొవ్వుపత్తుల ఫ్యాక్టరీకి ఆర్డర్లు విపరీతంగా వెళ్లినవి.

'రాయల్ టంకసాల' నేడు పనిచేయడం మానివేసింది. బి. బి. సి. రేడియో 'టెలివిజన్' మొదలైన కొన్ని కార్యక్రమాలను విరమించుకొన్నది. పరిశోధన పరిశోధనశాలలయానికి విద్యుచ్ఛక్తి సప్లయి ఆపివేశారు. మొత్తంమీద 25 లక్షలమందికి పని పోయివుంటుందని ఒకరి అంచనా.

భారతదేశంనుంచి వచ్చిన వర్తమానాలను ఇండియామంత్రి పెథిక్ లారెన్స్ నేడు తన కార్యాలయంలో ఒక కిటికీ దగ్గరకూర్చొని సంచి వెలుగులో చూచుకోవలసి వచ్చింది. ఇండియా కార్యాలయంలో కూడా విద్యుద్దీపాలు ఆరిపోయినవి. భవనమంతా అంధకార బంధురమైవున్నది. భవనంలో కిటికీలులేని గదులలో మాత్రం దీపాలు వేసుకొనిచ్చారు.

పులివెందల తాలూకా దొమ్మికేసు

జామీనుపై 110 మంది విడుదలకు హైకోర్టు నమ్మతి

చెన్నపురి, ఫిబ్రవరి 10: కడపజిల్లా పులివెందల తాలూకాలో డిసెంబరు 26 వ తేదీని జరిగిన దొమ్మి సందర్భంలో విచారణ చెయ్యబడుతున్న 110 మంది ముద్దాయిలను జామీనుపై విడుదల చెయ్యడానికి నేడు జస్టిస్ యువయా ఆలీ సమ్మతించిరి. దొమ్మిలో తుపాకులు ఉపయోగించారనే నేరంకింద విచారించబడుతున్న ఆశసుగు ముద్దాయిలకు మాత్రం జామీను నిరాకరించబడింది.

ఈ దొమ్మిలో మజ్జి వెంకటసుబ్బన్న మృతిచెందినాడు. నలుగురికి తుపాకి గుండు దెబ్బలు తగిలాయి.

ఈ దొమ్మి ఫలితంగా ఒక సంవత్సరం నుంచి అదనపు పోలీసు-బందోబస్తు నియమించినవార్త ఇతివరలో ప్రచురింపబడింది.

పసలూరు హత్యకేసు

చెన్నపురి, ఫిబ్రవరి 9: పసలూరులో (అనంతపురంజిల్లా) 1946 మార్చి 9వ తేదీని దొమ్మిజరిపి అచ్యుత బాలలక్ష్మి అనే జానిని హత్యచేసిన నేరంపై వెంకటపాటి పెద్ద పుల్లన్న మొదలైన ఆరుగురికి అనంతపురం సెషన్సు జడ్జి ఆజన్మకారాగారవాసశిక్ష విధించిరి. ముద్దాయిశిక్షను రద్దుచెయ్యవలసిందని హైకోర్టులో అప్పీలు చెయ్యగా గత శుక్రవారంనాడు జస్టిస్ యువయా ఆలీ నిరాకరించి వారిపై నక్షత్రభాగుడరిచిరి.

కాంప్రోమైజ్ కమీషనరు

మద్రాసు కాంప్రోమైజ్ కమీషనరు జె. పి. పినోయ్‌గారికి ఫిబ్రవరి 22 వ తేదీ నుంచి ఎనిమిది మాసాలు సెలవును మంజూరు చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసింది.

వేరొకరిని నియమించువరకు డిస్ట్రిక్టు మీషనరు రా. సా.సి. నరసింహంగారు కమీషనరుగా నియమింపబడిరి.

భారత ఆయుర్వేదసభ

కాన్పూరు, ఫిబ్రవరి 9: కాన్పూరు జిల్లా సార్సాల్‌లో అఖిలభారత ఆయుర్వేద సమ్మేళనం ఫిబ్రవరి 12 మొదలు 15 వ తేదీవరకూ ఆచంట లక్ష్మీపతిగారి అధ్యక్షతకింద జరుగుతుంది.

గ్రామాభివృద్ధికి కక్షలు తోడ్పడవు

గాంధీజీ ఉపన్యాసం

విజయనగరం (నవతాళి) ఫిబ్రవరి 10: "భారతదేశానికి పరిపాలకులు జన్మించుకవటిని, వారిని ఇంగ్లీషు విద్యాభ్యాసము చేసిన పురుషులు స్త్రీలు తుచ్ఛభోగరసముగా విస్మరించినారు. ఇది తలచుకొన్న కొద్దీ ఏడ్పు వెడుతూ ఉంది," అని గాంధీమహాత్ముడు నిన్నటిదినము వ్రాసియిచ్చిన ఉపన్యాసములో తెలియజేసినాడు. నిన్నటి దినము గాంధీజీ మౌనముతో ఉన్నాడు. అందువల్ల ఆయన ఆయాప్రశ్నలకు సమాధానము వ్రాసియిచ్చిన ఉపన్యాసము బోను చదివి బెంగాలీలోకి తర్జుమాచేసి చెప్పినాడు. మొదటిప్రశ్న, ఆయాగ్రామాలలో ప్రచారకులు చేయవలసిన పనిని గురించి గాంధీజీ ఈ విధముగా చెప్పినాడు." పెద్దపెద్ద నగరాలలో మాదిరిగా మనగ్రామాలలో కూడా అధికారముతోపాటు రాజకీయాలతోపాటు కక్షలు బయలుదేరినవి. ఈ కక్షలవల్ల గ్రామాభివృద్ధి మొప్పుకు వచ్చింది. అందువల్ల గ్రామాభివృద్ధికి అన్యపరోక్షముగా ఆపేక్షించడంకన్నా స్థానికపరోక్షము మీద ఆధారపడడమే ఉత్తమము. అధికారార్థ రాజ్యతంత్రము మీద ఆధారపడడము స్థానికబలము మీదనే ఆధారపడవలెను. ప్రతిగ్రామములోనూ ఒక్క యోగ్యుడయినా ఉంటాడు. గ్రామాభివృద్ధికి పూనుకొనేవాడు స్థానిక రాజకీయాలలో చాకచక్యముతో ప్రవర్తించవలెను. అన్ని పార్టీలవారి నీ సరిసమానముగా భావించవలెను. ఏ ఒక్క పార్టీని పెద్దయేరారు.

పార్టీలోసమ గ్రామాణాలను తొక్కవేయకపోవడము గ్రామాభివృద్ధికి భంగహేతువు అవుతుంది. అందువల్ల ఒక్కొక్క గ్రామములో పనిచేయడానికి ఒక్కొక్క ప్రచారకుడు చాలును ఈ పద్ధతి ఇతరచోట జయప్రదము అయింది. ప్రజాస్వామ్యపద్ధతికి అహింసాపద్ధతి అత్యవసరము. అహింసాపద్ధతి లేకుండా ప్రజాస్వామ్యము సాగడము అసంభవము. ఏ సమయములో తొందరపడి ఒక నిర్ణయానికి రాకూడదు మనము అనుకొన్నట్లుగా సాగకపోతే మనదే లోపము. అందుకు ఎవరినీ నిందించకూడదు మనము మనమే నిందించుకోవలెను.

6 జాతీయ శాస్త్రపరిశోధనాలయములు

90 లక్షల రూపాయల మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనసంఘ పాలకమండలివారు నిన్న తాత్కాలిక ప్రభుత్వ పరిశ్రమల సప్లయిలశాఖ సభ్యుడగు శ్రీ సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను సమావేశమై రాసాయనిక, భౌతిక, లోహ, బొగ్గు, గాజు, రోడ్డుశాస్త్రపరిశోధనకై ఆరు జాతీయ కర్మాగారముల నిర్మాణమునకును, వానిలో పరికరముల సమకూర్చుటకును తాదాపు 90 లక్షల రూపాయల ఖర్చు మంజూరుచేసిరి. ఇండియా ప్రభుత్వమువారినుండి ద్రవ్యము లభ్యమైన యెడల బెంగుళూరు శాస్త్ర పరిశోధనాలయమునకు 8 లక్షల రూపాయలు, భారత విశ్వవిద్యాలయములలోను, యితర సంస్థలలోను పరిశోధనలు సాగించుటకు 5½ లక్షలు యివ్వవలెనని తీర్మానించిరి. కొన్ని శాస్త్రపత్రికలను మంజూరుచేసిరి. వివిధ కళ శాగితపుత్పత్తి విషయమై పరిశోధనలు జరుపుటకు భారత వార్తాపత్రికల సంఘమువారు యిచ్చిన 5 లేక రూపాయల విరాళమును సభవారు అంగీకరించిరి.

విమానభాగములనుండి లభ్యమగు ఇనుప ముక్కలను వంటపాత్రల నిర్మాణమునందు ఉపయోగించు విషయమును సభవారు పరిశీలించి యిట్టిపాత్రలలో వండు ఆహారము ఆరోగ్యమునకు భంగకరమని తెలియవచ్చుటచేత, యిట్టి యినుమును వంటపాత్రల నిర్మాణములో ఉపయోగింపరాదని ప్రభుత్వమువారు హెచ్చరిక చేయవలసినదిగా కోరిరి.

గౌ॥ శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఉపన్యసించుచు, ప్రస్తుత కేంద్రప్రభుత్వము శాస్త్రపరిశోధనయెడల ఆక్షాంశాభిమానము కలిగియున్నదని చెప్పిరి. శాస్త్రజ్ఞానవిషయమున భారతదేశము అగ్రస్థానము వహించుటకు జాతీయపరిశోధనాలయములు కారణభూతమగునాక యని ఆశించిరి. 'మేము గృహపరిశ్రమలకు ప్రాముఖ్య మొసంగుచున్నమాట వాస్తవమే. ప్రజలకు నాగరికత్వవర్ధక శేర్పరుచుటకు, అభివృద్ధికి, మానవసౌఖ్యమునకు శాస్త్రజ్ఞాన మొకముఖ్యమైన మేము గ్రహించియేయున్నాము.' అని ఆచారిగారు చెప్పిరి.

(అ. ప్రె.)

బెండరులు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఉప్పు సప్లై చేయుటకు బెండరు

1947 మార్చి, ఏప్రిల్ మాసములలో 18,000 ఇంపీరియల్ టనుల ఉప్పు సప్లయిచేయుటకు బెండర్లుకోరబడుచున్నవి. బెండర్లను సీలుచేసి, కవరుమీద, "GS/OR/807 of February 1947" అని వ్రాసి పంపవలెను.

బెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పోర్టు బౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/-వంతున చెల్లించి బెండరు ఫారములు తీసికొనవచ్చును. బెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మనీయార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకు పంపవలెను.

బెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు, పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రశీదును దాచి, దిగువపంతకముదారుని ఆఫీసులో సరుకు సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలతో బెండరుఫారముపొందవచ్చును. బెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. బెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన బెండర్లను తీసుకొను ఆఖరు తేది 27-2-47 సాయంత్రము 3 గంటలు.

Madras 8-2-47 } Dy. GENERAL MANAGER, (Grain Shops)

సువాసనయుతమయిన ఆముదము

పరిశుద్ధమైన ఆముదంతో సువాసన చుప్పనటు తయారుచేయబడినది.

తలవెండ్రుకలను అందపరిచి, పోషించి, కాపాడును.

చింపిరితలలను అందముగా చేయును.

BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
ఏజంట్లు:
ఎన్ దేశాయ్ గాడర్ అండ్ కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.

జ్యోతిషం

వెండి, బంగారు, (దూది) బట్టల్లో నూనె, పప్పు మున్నగు వ్యాపారము చేయువారికి గ్రహపీడలను బట్టి నెల నెలకు తెలుపబడును

నెల ఫలితమునకు రు. 10/-
సంవత్సర ఫలితమునకు రు. 100/-

ఆర్. యం. సిద్ధేశ్వర శర్మ,
సత్యనారాయణపేట, గుంతకల్లు.

1,00,00,000 ఫోట్రోలు

కోటిఫోటోలను లక్షలాదిమంది సప్లయిచేయగలిగినందుకు మేము గర్వించుచున్నాము. 100 శాతము నాయకము. సినిమా తారల ఫోటోలు 8 తక్కువ పారెటు పైజు అల్బమునిలో వి. పి. పి. ద్వారా రు 3/- అ. ఏజెంట్లు కావలెను.

జక్ బాల ఏజెన్సీలు, రాజమండ్రి.

కల్పపండిట్ జి. శ్రీనివాసాచారి
27 సం॥ల అనుభవముగల
ఆయుర్వేద వైద్యులు
అతిమూత్రము, క్షయ, కుష్ఠు, వ్రణం, కాయకల్పములందు, స్పెషలిస్టు.
శ్రీ కల్ప
అతిమూత్రమునకు సిద్ధౌషధము
30 రోజుల మందు రూ 20/-
జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు
121, అన్నాపిళ్లైవీధి, జి.టి. మద్రాసు

ప్రెసిడెంటు అమ్లా
హేర్ ఆయిల్స్ ఉపయోగించుడు: అది కేశమును అభివృద్ధి చేయుట గాక; పెదుకండ్లు పీటికి చల్లదనమును యివ్వగలదు.

రతోడ్ ట్రేడింగ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ పెర్ఫ్యూమర్సు:
21: తులసింగం వీధి, సౌకారుపేట — మదరాసు.

Gevaert PAPERS
ఇవి యివ్వదు దొరుకుచున్నవి.
• రిటర్సు: శ్రేష్ఠమైన గాస్‌లైట్ పేపరు.
• విషెస్: కాంటాస్ట్ ప్రింటింగుకు. అందమైన డ్లాక్‌టోనుకు.
• బ్రెమ్లిన: 'బ్రేమిన' పద్ధతిలో విస్పష్టముగా శ్రేష్ఠ అంశము కనబడుటకు.
• ఆర్థోక్రోం: శ్రేష్ఠమైన ఎలా బార్డింగ్ పేపరు.
• జిలాట్సు బెండు: తొలిదటి మూడు డైపెన్సలు పేపరు.



అలయిడ్ ఫోటోగ్రాఫిక్సు లిమిటెడ్., 193 హారిస్ రోడు, బొంబాయి.

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
మచిలీపట్టణము.

1946 సం॥లో ఏర్పాటుచేసిన పోటీ పందెములో అందరి అర్హనైజర్లకంటె హెచ్చు వ్యాపారము చేసిన కారణంతో మొదటి బహుమానము కృష్ణాజిల్లాలో అర్హనైజరుగా పనిచేస్తున్న శ్రీ దావులూరి వెంకటేశ్వరరావు గారికీయబడిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

వెనకబడిన వారిలో వరుసగా
1. ద్వివేదుల సంగమేశ్వరరావుగారు, పార్వతీపురము,
2. గుడ్లవల్లేటి వెంకట సుబ్బారావుగారు, గుంటూరు,
ఉన్నారు.

బందరు, 5-2-47 } భట్లపెనుమర్తి రామకృష్ణారావు, జనరలు మేనేజరు.

ఎ. వి. నిలయంవారి "లుకోరియా క్యూర్"
స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.
90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0. - ప్యాకింగ్ పోస్టే అదనం.
ఆయుర్వేద వైద్యనిలయం,
రామాకాయుడుపేట, — మచిలీపట్నం.
అన్ని మందులషాపులలో దొరుకును.

అఖిలభారత ఖాదీ, స్వదేశీ ప్రదర్శనము
(నేషనల్ హైస్కూల్ ప్రాత విద్యార్థిసంఘ యాజమాన్యమున)
నేషనల్ హైస్కూల్ ఆవరణలో
(బసవన్‌గుడి, బెంగుళూరు సిటీ)
1947 ఏప్రిలు 18-వ తేదీ మొదలు, 1947 మే 8-వ తేదీవరకు
(రెండు తేదీలు కలుపుకొని)
ప్రదర్శనములో | ప్రదర్శనలు-గ్రామ పరిశ్రమలు, లలితకళలు, వినోద కాలక్షేపములు, సంగీతము, నాటకము, నృత్యము మున్నగునవి.
స్వదేశీ యుత్పత్తి కారులు వారి పదార్థములను ప్రదర్శించుటకు, అపూర్వావకాశము.
మీ దుకాణాలు వెంటనే బుక్‌చేసికొనుడు.
ప్రాస్పెక్టస్, వివరాలకు: కన్వీనరు,
ఆల్ ఇండియా ఖాదీ అండ్ స్వదేశీ ఎగ్జిబిషన్, బసవన్‌గుడి, పో. బెంగుళూరు.



10 నిముషములలో పని చేస్తుంది